


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక :89 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 29-03-2026 | పేజీలు :12 | వెల :03/-


**ఆరంభ పోరులో సన్‌రైజర్స్ ఓటమి..!**



## మూసీ నది శుద్ధిపై ముఖ్యమంత్రి సంకల్పం



ఎవరెన్ని విమర్శలు, అడ్డంకులు సృష్టించినా మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరం కనుమరుగయ్యే ప్రమాదం నుంచి కాపాడి, భవిష్యత్తు తరాలకు అత్యద్భుత నగరాన్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మూసీ నది శుద్ధి ప్రస్తుతం అత్యవసరమైన అంశమని, దీనిపై ఎలాంటి రాజీ ఉండదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా గండిపేట-మంచిరేవుల ప్రాంతంలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో శ్రీ మచిలేశ్వర స్వామి, శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయాల పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గోవు పూజ చేసి గోశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన పూజలు, శంకుస్థాపనలు ఘనంగా జరిగాయి. సుమారు 1400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని దాదాపు 8 ఎకరాల్లో రూ.700 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనతో పాటు ఈ ప్రాంతాన్ని ధ్యానమందిరాలు, సాంస్కృతిక కట్టడాలతో ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. మూసీ నది ప్రక్షాళనను ఏ పరిస్థితుల్లోనూ ఆపబోమని, ఇది ప్రభుత్వ దీక్ష అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రామప్ప ఆలయ నమూనాలో నిర్మాణాలు చేపట్టాలని సంకల్పించామని, ఇది యాదృచ్ఛికంగా కాకుండా దైవ సంకల్పంతో జరుగుతున్న కార్యక్రమమని అన్నారు. నదీ పరీవాహక ప్రాంతాలు అభివృద్ధికి కేంద్రబిందువులుగా మారుతాయని చరిత్ర చెబుతోందని, ముఖ్యమంత్రి సూచించారు.

## విమానయాన రంగంలో కొత్త దశ



నోయిడా, ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంత అభివృద్ధి చరిత్రలో మరో కీలక ఘట్టం నమోదైంది. జేవర్‌లో నిర్మించిన రెండో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘనంగా ప్రారంభించారు. దేశాన్ని "వికసిత్ భారత్" దిశగా తీసుకెళ్లే ప్రణాళికలో భాగంగా ఈ విమానాశ్రయం కీలక మౌలిక వసతిగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది. పెరుగుతున్న విమాన ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ ప్రాజెక్ట్, భవిష్యత్ భారత ఆర్థిక అభివృద్ధికి పునాది వేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జేవర్ విమానాశ్రయం ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా రూపుదిద్దుకుంది. ఆధునిక సాంకేతికతతో నిర్మించిన ఈ ప్రాజెక్టులో ఎయిర్ కార్గో టెర్మినల్, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ (ఎంఆర్‌వో) కేంద్రాలు, ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సంవత్సరానికి సుమారు 7 కోట్ల మంది ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యం ఈ విమానాశ్రయానికి ఉండటం దీని ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఈ స్థాయి సామర్థ్యం భారత విమానయాన రంగంలో ఒక పెద్ద మార్పుకు దారి తీస్తుందని నిపుణులు భావిస్తున్నారు. యమునా ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా సులభమైన రవాణా అనుసంధానం కల్పించడంతో ఈ విమానాశ్రయం ఢిల్లీ, నోయిడా, గ్రేటర్ నోయిడా మరియు పరిసర ప్రాంతాలకు మరింత చేరువవుతోంది. ఇప్పటికే ఉన్న ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఉన్న ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, అంతర్జాతీయ విమాన సర్వీసులను విస్తరించే అవకాశాన్ని ఇది అందిస్తుంది. తద్వారా ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతం ప్రపంచ స్థాయి రవాణా కేంద్రంగా ఎదగడానికి మార్గం సుగమం అవుతుంది. ఈ ప్రాజెక్ట్ వాణిజ్య, పరిశ్రమల రంగాలకు పెద్ద ఊతంగా నిలవనుంది. సృష్టించబడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన కార్యకలాపాలు వేగవంతం కావడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత బలాన్నిస్తుంది. అభివృద్ధిలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు.

## వైసిపి అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు

**శాసనసభలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**



రాష్ట్రంలో వైసిపి మరోసారి అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. శాసనసభలో శనివారం రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై ఆయన మాట్లాడుతూ.. కూటమి నేతలంతా కలిసికట్టుగా, స్థిరంగా ఉంటే వైసిపికి అవకాశం రాదన్నారు. రాజకీయాల్లో స్థిరత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కూటమి నేతల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నా అభివృద్ధి, స్థిరత్వంలో రాజీపడకూడదన్నారు. రాజకీయ స్థిరత్వం ఉంటేనే పెట్టుబడులొస్తాయన్నారు. అనైకృత, స్థిరత్వం లేకపోతే మాత్రం కూటమి ప్రభుత్వం ఇబ్బందులు పడుతుందని, ఈ పరిస్థితి తీసుకురాకూడదని అన్నారు. కూటమి నేతలకు డబ్బు అవసరం లేదని, తనకు సినిమాలు ఉన్నాయని, మిగతా వారికి ఇతర వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి నేరస్తులను ప్రోత్సహించకూడదన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిన ఆంధ్రప్రదేశ్ కన్నా భాష ప్రాతిపదికన మిగతా రాష్ట్రాలు ఆవిర్భవించి అభివృద్ధి చెందాయన్నారు. రాష్ట్రానికి మాత్రం 73 ఏళ్లుగా వివిధ రూపాల్లో అన్యాయం జరిగిందన్నారు.

## 'అమరావతి వద్ద' రాజధానిపై అసెంబ్లీలో తీర్మానం



అమరావతి బ్యూరో : ఎపి రాజధాని 'అమరావతి వద్ద' అనే పదాన్ని పునర్విభజన చట్టంలో సెక్షన్ 5 సబ్ సెక్షన్ 2 వద్ద చేర్చాలని ఎపి అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. దీన్ని ముఖ్యమంత్రి, శాసనసభాపక్ష నేత చంద్రబాబునాయుడు అసెంబ్లీలో శనివారం ఉదయం 11.11 గంటలకు ప్రవేశపెట్టారు. అలాగే అమరావతి అనగా ఎపి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎపిసిఆర్‌డిఎ) చట్టం 2014 కింద నోటిఫై చేయబడిన రాజధాని నగర ప్రాంతాలు కూడా కలిసి ఉంటాయి అనే పదాలను కూడా తీర్మానంలో చేర్చారు. దీనిపై చర్చలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు కలిసి మొత్తం 23 మంది సుమారు ఐదుగంటలపాటు చర్చించారు. అనంతరం తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించి, వెంటనే తీర్మానం కాపీని సిఎస్‌కు, కేంద్రానికి పంపించారు.

## ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్



ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : విశాఖపట్నం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఇండిగో విమానంలో శనివారం ఉదయం తలెత్తిన ఇంజన్ లోపం ప్రయాణికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. గాలిలో ఉండగానే విమానంలోని ఒక ఇంజన్ పనిచేయకపోవడంతో పైలట్లు అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతి కోరారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు 'ఫుల్ ఎమర్జెన్సీ' ప్రకటించారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అవ్వడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారండ శనివారం ఉదయం విశాఖపట్నం నుంచి ఢిల్లీకి (బోయింగ్ 737) విమానం బయలుదేరింది.

## గ్రామీణ వైద్యానికి గ్రహణం



కాకినాడ ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అందాల్సిన అత్యవసర వైద్య సేవలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే 104 ఆరోగ్య సేవలు క్రమంగా తమకు దూరమవుతున్నాయనే ఆందోళన పేద వర్గాల్లో కనిపిస్తుంది. వైద్యులు సక్రమంగా విధులకు హాజరు కాకపోవడం, అవసరమైన మందులు పూర్తిస్థాయిలో అందు బాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు చేరువగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ సేవలు అరకొరగానే అందుతుండడంతో కూటమి సర్కారుపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మోహన్ బాబుకు ఇచ్చిన పద్మశ్రీని వెనక్కు తీసుకోవాలి



ఎంబియును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి : అఖిలపక్ష నేతలు

తిరుపతి (మంగళం) : సినీ నటుడు, ఎంబియు ఛాన్సలర్ మోహన్ బాబుకు ఇచ్చిన పద్మశ్రీని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని, మోహన్‌బాబు యూనివర్సిటీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అఖిలపక్ష నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమాజసేవ చేసిన వారికి ఇచ్చే పద్మశ్రీని ఎంతోమంది విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న మోహన్‌బాబుకు ఇవ్వడం తగదన్నారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, కాంగ్రెస్, అఖిలపక్ష నేతలు మాట్లాడారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ చక్కగా చూసుకోవాలని, అసాంఘిక శక్తులను అరాచకాలను అణచివేయాలని చెబుతుంటారని, ఇద్దరు విద్యార్థులను కిడ్నాప్ చేసిన మోహన్ బాబును కూటమి ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు.విద్యార్థి సంఘం నేతలను కిడ్నాప్ చేసి వారిని అంతమొందించడానికి ప్రయత్నించడంలో మంచు మోహన్ బాబు, మంచు విష్ణుల పాత్ర ఉందని పోలీసులు చెప్పినా ఇప్పటివరకు కేసు నమోదు అయినా ఎందుకు అరెస్టు చేయడం లేదన్నారు.

## రిలయన్స్ బయో ఫ్యాక్టరీ వద్ద ఆందోళన



కొడవలూరు : నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం పెయ్యలపాలెం గ్రామంలో ఇటీవల ఏర్పాటు చేసిన రిలయన్స్ బయో ఫ్యాక్టరీ వల్ల దుర్గంధం, ఈగల మోత భరించలేకపోతున్నామని ఫ్యాక్టరీ వద్ద గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూడ పంచాయతీ అనుమతులు, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా చట్ట విరుద్ధంగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఫ్యాక్టరీ వల్ల ఎలాంటి కాలుష్యమూ ఉండదని అధికారులు, ఫ్యాక్టరీ బాధ్యులు తెలిపారని, నేడు ఈ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామన్నారు. కనీసం ఇంట్లో భోజనం కూడా చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రులు పెద్ద పెద్ద శబ్దాలు వస్తుండడంతో చిన్న పిల్లలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నామని తెలిపారు. రాత్రులు పెద్ద పెద్ద శబ్దాలు వస్తుండడంతో చిన్న పిల్లలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నామని తెలిపారు. సమస్యలపై కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. దీంతో విధిలేక ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేపట్టినట్లు తెలిపారు.

## తమిళనాడులో ఖరారైన డిఎంకె పొత్తులు



చెన్నై : తమిళనాడు ఎన్నికల్లో డిఎంకె పార్టీతో మిత్రపక్షాల పొత్తులు కొలిక్కివచ్చాయి.డిఎంకె కూటమి పొత్తుల్ని ఖరారు చేసింది. మొత్తం 234 నియోజకవర్గాల్లో డిఎంకె 164 సీట్లలో పోటీ చేస్తుంది. మిగిలిన 70 స్థానాలను కాంగ్రెస్‌కు 28 సీట్లు, డిఎండికెకు 10 సీట్లు, విసికెకు 8 సీట్లు, సిపిఎం, సిపిఐలకు 5 స్థానాలు, ఎండిఎంకెకు 4 స్థానాలు కేటాయించింది.

## శివ నందీశ్వర హుండీ లెక్కింపు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 28:**

బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామంలోని శ్రీ శివ నందీశ్వర స్వామి దేవస్థానం కు సంబంధించిన శాశ్వత హుండీని లెక్కించారు. నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏడాదికి సంబంధించి హుండీని లెక్కించారు. హుండీలో 39,288 రూపాయలు వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శివ నందీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మద్దిగారి పుష్పరాజు, మండలి సభ్యులు ఈవో నాగప్రసాద్ మద్దిగారి పాపయ్య, మురళి, దేవస్థానం అర్చకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.?

## ప్రజలకు గ్యాస్ అందించడంలో బిజెపి ప్రభుత్వం విఫలం

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 28**

పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు హోటళ్లకు గ్యాస్ ను సరైన సమయంలో అందించడంలో దేశంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, గ్యాస్ రేట్లను పెంచడం చాలా సిగ్గుచేటని, ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసిం వలి ఆధ్వర్యంలో శనివారం స్థానిక సోమప్ప కూడలి లో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు . దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు కనీస సౌకర్యాలు అందించడంలో కూడా విఫలం చెందిందని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని చేరయని, రైతులకు గిట్టుబాటు ధర అందించడంలో విఫలం చెందారని, యువతకు ఉద్యోగాలు అందించడంలో కూడా విఫలం చెందారని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని తెలిపారు. గ్యాస్ కొరతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, బిజెపి ప్రభుత్వానికి ముందు జాగ్రత్త లేకపోవడమే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. గ్యాస్ బుకింగ్ చేసిన 15 రోజులకు కూడా గ్యాస్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ పేరుతో రేట్లు చాలా పెంచుతున్నారని తెలిపారు. ఝా+ గ్యాస్ చాలా చోట్ల బ్లాక్ మార్కెట్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు సరైన సదుపాయాలు కల్పనలో విఫలం చెందిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో బీజేపీ ప్రభుత్వానికి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ వైపు ప్రజలు చూస్తున్నారని తెలిపారు అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్ దేశాయ్,చీూఖ× వీరేష్ యాదవ్, కసిం,నరసప్ప,పరమేష్, విష్ణు,రాఫీక్, లోకేష్,నజీర్, అబ్దుల్, ఆనందు,బనావసి జైపాల్, గోల్డ్ రఫీక్, మహబూబ్ బాషా, వలి,రాజా,తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :- మార్చి 28:**

కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వి. చిన్న ఆంజనేయులు (46), తండ్రి చెన్నప్ప, సిద్దయ్యగుట్ట కాలనీ, ధర్మవరం పట్టణం, అనంతపురం జిల్లా కు చెందిన వ్యక్తిని పోలీసులు బనగానపల్లె జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (జీఖీజవీ) కోర్టులో హాజరు పరిచారు. కేసును విచారించిన మెజిస్ట్రేట్ ముద్దాయికి ఒక నెల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధించారు.కోర్టు ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల పోలీసులు ముద్దాయిని ఆళ్లగడ్డ సబ్ జైలుకు తరలించారు అని కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక': అర్జీల సమర్పణకు జిల్లా కలెక్టర్ పిలుపు

**కలెక్టరేట్‌తో పాటు అన్ని మండల, మున్సిపల్ కార్యాలయాల్లో వినతుల స్వీకరణ**

**సమాచారం కోసం 1100 నంబర్, 'మీకోసం' వెబ్‌సైట్ సౌకర్యం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మార్చి 28:**




ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం ఈ నెల 30వ తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరిస్తారని ఆమె పేర్కొన్నారు. అన్ని కార్యాలయాల్లో అందుబాటులో వినతుల స్వీకరణ: జిల్లా కేంద్రంలోనే కాకుండా, ప్రజల సౌకర్యార్థం అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు (వీ=ూ), రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మరియు మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రానవసరం లేకుండా స్థానిక కార్యాలయాల్లోనే అర్జీలు అందజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్జీ స్థితిగతులపై ప్రత్యేక నిఘా: అర్జీదారులు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారం ఏ దశలో ఉంది? ఎందుకు జాప్యం జరుగుతోంది? వంటి వివరాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది: కాల్ సెంటర్: 1100 నంబర్‌కు ఫోన్ చేసి తమ అర్జీ స్థితిగతులను తెలుసుకోవచ్చు. ఆన్‌లైన్ నమోదు: ప్రజలు నేరుగా వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ వివరించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని, ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీపై సానుకూలంగా

# జిల్లాలో జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్‌కు శ్రీకారం









**ప్రభుత్వ సంస్థల్లో చెత్త నిర్వహణకు సమగ్ర కార్యాచరణ ప్రారంభం. 40 రోజుల్లో చెత్త రహిత సంస్థల లక్ష్యం. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మార్చి 28:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్" (చెత్త రహిత సంస్థలు) కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని దేవనగర్‌లో "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్ " థీమ్‌తో నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. పురపాలక ప్రాథమిక పాఠశాల వరకు సాగిన ఈ ర్యాలీలో కలెక్టర్ స్వయంగా పాల్గొని పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కంపోస్ట్ పిట్‌ను ప్రారంభించి, దాని నిర్వహణపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థల్లో చెత్త నిర్వహణను శాస్త్రీయంగా, క్రమబద్ధంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని 1363 ప్రభుత్వ పాఠశాలలు, 1663 అంగన్‌వాడీ కేంద్రాలు, 153 సంక్షేమ వసతి గృహాలతో సహా సహా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఈ కార్యక్రమంలో చేర్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సంస్థలో మూడు రకాల డస్ట్‌బిన్‌ల ద్వారా చెత్తను వేర్వేరుగా సేకరించడం జరుగుతోందన్నారు. తడి చెత్తను కంపోస్ట్ పిట్‌లలో ఎరువుగా మార్చడం, పొడి చెత్తను వేరు చేసి విక్రయించడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. ప్రమాదకర చెత్తను సురక్షితంగా మున్సిపాలిటీ/పంచాయతీకి అప్పగించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు చెత్త విభజన, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఇంటి వద్ద కంపోస్టింగ్ విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉపాధి హామీ పథకం మరియు స్వయం సహాయక బృందాల ద్వారా కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తూ, కిచెన్ గార్డెన్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని 4045 రోజులలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ సంస్థలు పరిశుభ్రంగా, పర్యావరణ అనుకూలంగా మారడమే కాకుండా ప్రజల్లో కూడా బాధ్యతాయుతమైన చెత్త నిర్వహణపై అవగాహన పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి వేడుక





**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. మార్చి 28:**

నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి వేడుకలు ఎం ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనముగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు 1914, మార్చి 28, న చియ్యేడు గ్రామంలో జన్మించారు. నారాయణాచార్యులు చిన్న వయసులోనే భారతం, భాగవతం, పురాణాలతోపాటు సంగీతం, వ్యాకరణం, ఛందస్సు, భరత నాట్యం తదితరాలు నేర్చుకున్నారు.సంగీతం, సాహిత్యం, నాట్యం అతనులో త్రివేణీ సంగమంలా మిళితమయ్యాయి. కడపలో శ్రీ రామకృష్ణా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు.14 భాషలు అతను బహుభాషావేత్త, తుళు, ఫ్రెంచి, పర్షియన్ లాంటి నేర్చుకున్నారు. ఉర్దూలో హంస రాజ్ రహబ్బర్ వ్రాసిన నవలను సంఘర్షణ పేరుతో తెలుగులో అనువదించారు. అతనుకు సరస్వతీ పుత్ర బిరుదు కలదు. ఈ ఒక్క బిరుదునే గొప్ప గౌరవంగా భావించి ఉంచుకు న్నారు. తెలుగులో అతను వ్రాసిన శివతాండవం అతనుకు ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టింది. దీనిని అనేకమంది పండితులు ఆధునిక మహా కావ్యంగా అభివర్ణిస్తారు. ఇది ఆరు భాగాలుగా ఉంది. లీప్స్ ఇన్ ది విండ్ దుర్యోధనుడి కథ ఆధారంగా వ్రాసిన "ది హీరో" ఆంగ్లంలో అతను స్వంత రచనలు. భాగవతాన్ని ఇంగ్లీషులోకి అనువదించారు. భారత ప్రభుత్వం అతనుకు పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు తో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు, మనోహర్ రెడ్డి, కాళీ శ్రీ చరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల సీనియర్ నేత మిద్దె చిన్న హుస్సేన్ కు అమరావతి రావాలని ముఖ్యమంత్రి పిలుపు





టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేళ సీఎం నివాసంలో ప్రత్యేక భేటీ.

పార్టీ కోసం శ్రమించిన 52 మంది సీనియర్లకు ఆహ్వానం - అందులో మిద్దె చిన్న హుస్సేన్ కు చోటు. మంత్రి ఫరూక్ ఆశీస్సులతో దక్కిన గౌరవంపై హర్షం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మార్చి 28:

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పార్టీ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా అహర్నిశలు కృషి చేసిన 52 మంది సీనియర్ నాయకులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా గౌరవించనున్నారు. ఈ నెల 29వ తేదీన ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమానికి నంద్యాల జిల్లా నుంచి సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మరియు మంత్రి ఫరూక్ ముఖ్య అనుచరుడు మిద్దె చిన్న హుస్సేన్ కి ఆహ్వానం లభించింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పటిష్టత కోసం పనిచేసిన నిబద్ధత గల నాయకులను గుర్తించిన అధిష్టానం, వారి సేవలను కొనియాడుతూ ఈ ఆహ్వానాన్ని పంపింది. ఈ సందర్భంగా మిద్దె చిన్న హుస్సేన్ మాట్లాడుతూ టీడీపీ పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తున్నానని . గత ఐదేళ్ల ప్రతిపక్ష కాలంలో ఎన్నో ఒత్తిళ్లు ఎదురైనా, ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం చేశామన్నారు . నా కష్టాన్ని గుర్తించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు మంత్రి ఎన్ఎండి ఫరూక్ నన్ను ఈ జాబితాలో ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందని . ఈ గౌరవం నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ ఆహ్వానం పట్ల నంద్యాల జిల్లా తెలుగుదేశం శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. నియోజకవర్గంలో పార్టీ విజయానికి మరియు మంత్రి ఫరూక్ గెలుపులో చిన్న హుస్సేన్ కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# అమరావతిపై చారిత్రక తీర్మానం: నవ్యాంధ్ర భవిష్యత్తుకు భరోసా



'మూడు ముక్కలాట'కు ముగింపు.. రాజధానిపై చట్టబద్ధత అభినందనీయం

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మార్చి 28:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక మరియు శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన తీర్మానం చారిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందని హర్షం వ్యక్తం చేశారు. రైతుల త్యాగం – చంద్రబాబు దార్శనికత: రాష్ట్ర విభజన తర్వాత ఎదురైన క్లిష్ట పరిస్థితుల్లో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతి రైతులు ఏకంగా 34 వేల ఎకరాలను త్యాగం చేశారని పార్వతమ్మ గుర్తు చేశారు. అటువంటి అసమాన త్యాగంతో నిర్మితమవుతున్న రాజధానిని గత పాలకులు తమ రాజకీయ స్వార్థం కోసం అభాసుపాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ విధ్వంసంపై ధ్వజం: "గత వైసీపీ ప్రభుత్వం 'మూడు రాజధానులు' అనే మూడు ముక్కలాటతో ప్రజల మనోభావాలతో ఆడుకుంది. వైసీపీ పాలకులు చేసిన విధ్వంసం వల్ల అమరావతి అభివృద్ధికి ఏళ్లూ దూరమైంది. రాజధానిని ముక్కలు చేయాలని చూడటం వల్ల రాష్ట్రం సర్వనాశనమైంది" అని ఆమె ఘాటుగా విమర్శించారు. వైసీపీ చేసిన చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దుతూ, నేడు ఎన్డీఏ ప్రభుత్వం అమరావతిని శాశ్వత రాజధానిగా స్థిరపరుస్తూ తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు: రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి పార్వతమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ చట్టబద్ధతతో రాష్ట్ర అభివృద్ధికి మళ్లీ పూర్వవైభవం వస్తుందని, అమరావతి మళ్లీ విశ్వనగరంగా విరాజిల్లుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి








పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మార్చి 28:

నిత్యం వార్తల సేకరణలో, పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయ ఆవరణలో కిమ్స్ ఆస్పత్రి సహకారంతో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి, అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య శిబిరం విశేషాలు: ఈ మెడికల్ క్యాంప్‌లో జర్నలిస్టులకు పలు రకాల కీలక పరీక్షలు నిర్వహించారు: రక్తపోటు మరియు షుగర్ పరీక్షలు. ఈసీజీ సీరం క్రియాటినిన్ వంటి ముఖ్యమైన రక్త పరీక్షలు. ప్రభుత్వ లక్ష్యం – జర్నలిస్టుల సంక్షేమం: ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజానికి సమాచారాన్ని చేరవేసే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "పని ఒత్తిడి వల్ల జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తోంది. జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆమె కోరారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, కిమ్స్ వైద్యులు డాక్టర్ ఎస్.భాను, డాక్టర్ మహమ్మద్ నిహాల్ పాల్గొన్నారు. అలాగే కిమ్స్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్లు కె.ఎం.బాషా, ఆనంద్ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# ప్రవేశానికి మూడు రోజులే గడువు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 28:

2026 – 27 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి లో చేరేందుకు మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉందని బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుర్ రాఫీ తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ నెల 31 తేదీలోగా ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తులు పంపుకోవాల్సి ఉంటుందని, గడువు దాటిన తర్వాత దరఖాస్తులను ఎలాంటి పరిస్థితులలోనూ స్వీకరించబోమని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు ఆదర్శ పాఠశాలలో చేరేందుకు వెంటనే దరఖాస్తులను పంపుకోవాలని సూచించారు. ఏప్రిల్ 12న బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో ఉదయం 10 నుండి 12 గంటల వరకు అర్హత పరీక్షను నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# లక్కందిన్నెలో భూ మాఫియా గుబులు: ప్రభుత్వ భూములపై 'రికార్డుల' మాయాజాలం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మార్చి 28:



అనామకుల పేర్లతో ఆన్‌లైన్ అడంగల్ నమోదు.. గ్రామస్తుల తీవ్ర ఆందోళన మంత్రాలయం నియోజకవర్గ వ్యక్తుల దౌర్జన్యం – మద్యం సేవించి బెదిరింపులు! సమగ్ర విచారణ జరిపి భూములను పేదలకు పంచాలి: వి.వి. నాయుడు డిమాండ్ దేవనకొండ మండలం లక్కందిన్నె గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములపై కన్నేసిన కొందరు అక్రమార్కులు, రికార్డులను తారుమారు చేసి దౌర్జన్యాలకు దిగుతున్నారని రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షుడు వి.వి. నాయుడు మండిపడ్డారు. శనివారం కర్నూలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన లక్కందిన్నె భూ వ్యవహారంపై సంచలన విషయాలను బయటపెట్టారు. రికార్డుల్లో మాయాజాలం.. అధికారుల అండదండలు? లక్కందిన్నె గ్రామం, పాలకుర్తి రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.130లో ఉన్న భూమి దశాబ్దాలుగా సాగులో లేని ప్రభుత్వ బీడు భూమి అని, అయితే ప్రస్తుతం ఆన్లైన్ రికార్డుల్లో ఆస్పరి మండలానికి చెందిన సురేంద్ర మురళి మోహన్ రావు అనే వ్యక్తి పేరుపై ఇది నమోదై ఉండటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని నాయుడు ఆరోపించారు. అలాగే తెర్నేకల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.342లో సుమారు 11.47 ఎకరాల భూమి అనామకుల పేర్ల మీదకు ఎలా వెళ్ళిందని ఆయన ప్రశ్నించారు. గతంలో కరణం వృత్తిలో ఉన్నవారి వారసులు తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఈ అక్రమాలకు పాల్పడి ఉండవచ్చని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రౌడీయిజం.. భయాందోళనలో ప్రజలు మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన బాల నాగిరెడ్డి అనుచరులమని చెప్పుకుంటూ, సుమారు 50 మంది వ్యక్తులు గ్రామంలోకి చొరబడి భయానక వాతావరణం సృష్టిస్తున్నారని వి.వి. నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. "మద్యం సేవించి గుంపులుగా తిరగడం, ట్రాక్టర్లతో భూములను దున్నిస్తూ స్థానిక రైతులను బెదిరించడం అత్యంత ఖండనీయం. మన నియోజకవర్గం కాని వారు ఇక్కడకు వచ్చి దౌర్జన్యం చేయడం రౌడీయిజం కాక మరేమిటి?" అని ఆయన ప్రశ్నించారు. చట్టాన్ని లెక్కచేయని వైనం: స్థానిక రైతులు బోయ కృష్ణయ్య, యల్లప్ప వంటి వారు చట్టబద్ధంగా అభ్యంతర పత్రాలు సమర్పించినప్పటికీ, అధికారులు వాటిని పరిశీలించకుండా సర్వేకు సిద్ధపడటం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట అని నాయుడు విమర్శించారు. వివాదం కోర్టులో లేదా అధికారుల వద్ద తేలాలి తప్ప, బలప్రయోగంతో కాదని ఆయన స్పష్టం చేశారు. డిమాండ్లు: వివాదాస్పద సర్వే నంబర్లపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరపాలి. అక్రమంగా నమోదైన ఆన్లైన్ రికార్డులను తక్షణమే రద్దు చేయాలి. గ్రామంలోకి వచ్చి దౌర్జన్యం చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఒకవేళ ఆ భూమి ప్రభుత్వానిదే అయితే, వెంటనే స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మరియు పోరాట సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎర్రగుంటపల్లిలో ముగిసిన ఎడ్ల బండ్ల పోటీలు





పల్లె వెలుగు -ప్యాపిలి మార్చి 28:

ఎర్రగుంటపల్లి గ్రామంలో నిర్వహించిన ఎడ్ల బండ్ల పరుగు పోటీలు అత్యంత ఉత్సాహంగా, ఉత్కంఠభరితంగా ముగిశాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మేలు రకం ఎద్దులు ఈ పోటీల్లో తమ సత్తా చాటాయి. పోటీల అనంతరం విజేతలకు దాతల సహకారంతో నిర్వాహకులు బహుమతులను అందజేశారు.పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన జట్లు మొదటి బహుమతి జోన్నగిరి మస్తాన్ జట్టు కైవసం చేసుకోగా ఈ బహుమతిని పి. రజనీ కాంత్ రెడ్డి,రెండవ బహుమతి గోవిందవాడ జట్టు సాధించింది. దీనిని మనోహర్ రెడ్డి & భరత్, మూడవ బహుమతి పెంగన్నపల్లి జట్టు గెలుచుకుంది. ఈ బహుమతిని శివ కుమార్ రెడ్డి,నాల్గవ బహుమతి గోవిందవాడ మరియు కోల్లకుంట్ల జట్లు సంయుక్తంగా సాధించాయి. దీనిని బి. నారాయణ రెడ్డి,ఐదవ బహుమతి లింగదార జట్టు సొంతం చేసుకుంది. ఈ బహుమతిని అలారి లక్ష్మన్న (బ్రదర్స్) అందజేశారు.గ్రామీణ సంస్కృతిని, క్రీడలను ప్రతిబింబించేలా సాగిన ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన దాతలకు మరియు పాల్గొన్న రైతన్నలకు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుధ్యం పై కలెక్టర్ సీరియస్

**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 28:**

బండి ఆత్మకూరు మండలంలో పారిశుద్ధ పనుల నిర్వహణలో అధికారుల వహిస్తున్న నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నంద్యాల జిల్లాలలోనే ఏ మండలంలో లేనివిధంగా ఒక్క బండి ఆత్మకూరు మండలం నుండే పారిశుధ్యం పనుల విషయంలో అనేక విధాలుగా ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ ఆగ్రహించినట్లుగా తెలుస్తోంది. సోమవారం బండి ఆత్మకూరు మండలంలో తాను పర్యటిస్తానని, ఈలోగా పారిశుధ్య పనుల నిర్వహణలో మార్పు రాకపోతే సంబంధిత అధికారులపై కఠినంగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించినట్లుగా తాజా సమాచారం. ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమానికి గ్రహణం పట్టింది. పంచాయతీ కార్యదర్శుల అలసత్వం కారణంగా హరితరాయబారులు ఈ విషయంలో నిర్లక్షముగా వ్యవహారిస్తున్నారు.బండిఆత్మకూరు మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో ఎక్కడ చూసిన చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి.తడి చెత్త,పొడిచెత్త వేరు వేరు చేసి డంపింగ్ యార్డులకు తరలించాలన్న విషయాన్ని హరిత రాయబారులు పూర్తిగా విస్మరిస్తున్నారు. ఈ విషయాన్ని పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నారు.బండిఆత్మకూరు మండలంలో,బి కోడూరు,పరమటూరు,సోమయాజులపల్లె, నారాయణాపురం గ్రామాలు మినహాయించి,బండిఆత్మకూరు పార్నపల్లె,ఈర్నపాడు,కడమలకాలువ,సింగవరం,సంతజూటూరు,పెద్దదేవలాపురం,భోజనము,కాకనూరు,ఎర్రగుంట్ల,లింగాపురం.,గాలిచేన్నయ్య పాలెం గ్రామాలలో లక్షలు ఖర్చు చేసి జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద డంపింగ్ యార్డ్ షెడ్లను నిర్మించారు.ఈర్నపాడులో డంపింగ్ షెడ్డు గ్రామంలో దిష్టి బొమ్మాలా దర్శనమిస్తూ ఉంది.మరి కొన్ని గ్రామాలలో షెడ్లు నిరూపయోగంగా ఉన్నాయి.పొడిచెత్తను,తడి చెత్త ను వేరుచేసి డంపింగ్ యార్డులకు తరలించాల్సిన హరిత రాయబారులు ఎక్కడంటే అక్కడా ఉరిబయట పడవేస్తున్నారు. గ్రామాలలో చెత్త ను సేకరించిన పిదప సైకిళ్లను ఊరి బయట పడవేసి పోతున్నారు. ఇక డ్రైనేజి కాలువలలో పేరుకొని పోయిన పూడికను ఎత్తి వేసే విషయంలో నిర్లక్ష ధోరణిని ప్రదర్శిస్తున్నారు.పండుగలకు,పబ్బాలకు సైతం పూడికను తొలగించడంలేదు. పుష్కరానికోసారి అన్నట్లు గా కోళ్లు గెలికినట్లు కాలువలలో పూడికలెత్తుతూ ఉన్నారని మండల ప్రజలు ఘాటుగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఎవరైనా పారిశుధ్యం పనులపై ఫిర్యాదు చేస్తే చర్యలు మాత్రం శూన్యం. మొన్నటికి మొన్న ఉగాది రంజాన్ లాంటి పెద్ద పండుగలు వస్తే డ్రైనేజీలలో పూడిక పనులను చేపట్టకుండా బ్లీచింగ్ పౌడర్ మాత్రం చల్లి అధికారులు చేతులు దులుపుకున్నారు. రెండు రోజుల క్రితం బండి ఆత్మకూరులో ప్రక్లైనరు తెప్పించి ఒక ప్రాంతంలోనే పూడిక తీసి కార్యక్రమాన్ని మమ అనిపించారు.

## బండి ఆత్మకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 28:**

బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయం ఆవరణంలో ఇంకుడు గుంతలు హీరో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా తడి చెత్త పొడి చెత్త వేరుచేసి సహజ ఎరువుల తయారీ గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమం పై అధికారులలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. గృహ పారిశ్రామిక వాణిజ్య కార్యకలాపాల నుండి ఉత్పన్నమయ్యే చెత్తను సేకరించి శాస్త్రీయంగా సహజ ఎరువులను తయారు చేయవచ్చునని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఇంకుడు గుంతలు నిర్వహణ చేపట్టి తడి చెత్త పొడి చెత్త వేలు చేసి సహజ ఎరువులను తయారు చేయాలని సూచించారు. సహజ ఎరువుల ద్వారా మొక్కల పెంపకం చేపట్టి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతమ్మ ఎంపీడీవో గాయత్రి, ఏపీవో డాక్టర్ వసుధ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, ఏవో శ్యామల, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి అక్బర్ వీఆర్వోలు అబ్దుల్ కలాం నాగార్జున సచివాలయ సిబ్బంది అంగన్వాడి టీచర్లు రాజమ్మ నాగమ్మ సముద్రమ్మ లతోపాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై జగన్మోహన్, ఏఎస్ఐ భాష, పోలీస్ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేసుకున్నారు. ప్రతి ఒక్క పౌరుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. ఇదిలా ఉండగా పార్నపల్లె గ్రామంలో సర్పంచ్ షబ్బీర్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. లింగాపురం గ్రామంలో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించి బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.




## ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లాష్ ఫ్లడ్స్ పై మాక్ డ్రిల్ నిర్వహణ








**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మార్చి 28:**

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ అవగాహన కార్యక్రమాల భాగంగా ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లాష్ ఫ్లడ్స్ (వరదలు)పై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని చెరువుకట్ట (వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశం)వద్ద ఫ్లాష్ ఫ్లడ్స్ పై మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. ఎఎస్పి ఎం. జావళి ఆల్ఫోన్స్, ఆర్డీఓ విశ్వనాథ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, ఆర్టీఓ శివ కుమార్ రెడ్డి, ఎఆర్డీ ఎస్పీ శ్రీనివాసరావు, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, ఎ ఆర్ రిజర్వు ఇన్స్పెక్టర్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ గతంలో తుఫానులు, వరదల సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు, రక్షణ చర్యలపై అధికారులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. రాష్ట్రం నుండి వచ్చిన ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు ప్రాక్టికల్ మాక్ డ్రిల్ ద్వారా వివిధ అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ప్రజలను సురక్షితంగా ఎలా తరలించాలి అనే అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎఎస్పి ఎం. జావళి ఆల్ఫోన్స్ మాట్లాడుతూ ముఖ్యంగా బోట్ క్యాప్సైజ్ అయినప్పుడు చేపట్టాల్సిన రెస్క్యూ ఆపరేషన్లు, బాధితులను రక్షించే విధానాలపై ప్రత్యక్షంగా ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించారన్నారు. అలాగే విపత్తు సమయంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఎంత కీలకమని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్లలో విభాగాల మధ్య సమర్థవంతమైన కోఆర్డినేషన్ ద్వారా ప్రాణ నష్టం తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరూ కలసికట్టుగా పనిచేస్తేనే అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలమని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విపత్తుల సమయంలో ఆందోళనకు లోనుకాకుండా తగిన జాగ్రత్తలు పాటించడం, ప్రాణనష్టం తగ్గించే టెక్నిక్స్ వినియోగం వంటి అంశాలను ఆర్డీఓ వివరించారు. అంతేకాక అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సిపిఆర్ (సి పి ఆర్) వంటి లైఫ్ సేవింగ్ విధానాలపై కూడా శిక్షణ అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మాక్ డ్రిల్‌ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ బృందానికి మరియు సహకరించిన విభాగాలందరికీ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ను కలిసిన రైతు సంఘం ప్రతినిధి బృందం..**


**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.మార్చి 28:**

నంద్యాల జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు 2,400 రూపాయల ప్రకారం ప్రభుత్వమే రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ను కోరింది. ఈ మేరకు శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి టి. రామ చంద్రుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఏ .సురేష్, జిల్లా నాయకులు జి .శ్రీనివాసరెడ్డి ల ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.రాజశేఖర్, టి. రామ చంద్రుడు లు కలెక్టర్ తో మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో లక్షలాది ఎకరాల్లో మొక్కజొన్న వేసిన రైతాంగం అధిక వర్షాలకు తగ్గిన దిగుబడి వల్ల సకాలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, మధ్య దళారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేయడం మూలంగా తీవ్రంగా నష్టపోయారన్నారు.కనీసం రబీ సీజన్లోనైనా పండించుకుని అప్పుల బాధ నుండి విముక్తి చెందుదామని ఆశతో లక్షన్నర ఎకరాలకు పైగా జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న సాగు చేస్తే, ఎకరాకు 40,000 వరకు పెట్టుబడి పెట్టగా, దిగుబడి మాత్రం ఎకరాకు 30 కింటాల వరకు వచ్చిన , మధ్య దళారులు సిండికేట్ గా ఏర్పడి క్వింటా కేవలం 1600 నుండి 1700 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా జిల్లాల్లో మొక్కజొన్న పంట వేసిన ప్రతి రైతు ఎకరాకు 20 నుండి 25 వేల రూపాయల వరకు నష్టపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మద్దతు ధరల చట్టాలు చేయడం తప్ప ఆచరణలో ఆ చట్టాలను అమలు చేయడం లో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఫలితంగా క్వింటా 2400 రూపాయలకు అమ్ముకోవాల్సిన రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల దయదక్షిణ్యాలపైఆధారపడి పంటలు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా జిల్లా వ్యాప్తంగా రైతాంగం తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయి, వడ్డీ వ్యాపారస్తుల ఒత్తిడీలు తట్టుకోలేక అవమానులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన ప్రభుత్వాలు రైతాంగం వాడే విత్తనాలు, ఎరువులు ,పురుగుల మందులు ధరలు విపరీతంగా పెంచడం తప్ప, తాము ప్రకటించిన మద్దతు ధరల చట్టాలను సకాలంలో అమలు చేయాలనే ఆలోచన, శ్రద్ధ పెట్టడం లేదన్నారు. కావున ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగానే రైకాంగం ఆత్మహత్యలు రోజురోజుకు జిల్లాల్లో పెరిగిపోతున్నవి. కావున జిల్లా కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకుని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నలను ప్రభుత్వమే 2400ప్రకారం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా జిల్లా కలెక్టర్ స్పందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా రైతు సంఘం నాయకులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉందని, అయినప్పటికీ సమస్యను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## విద్య ద్వారా వినూత్న ఆవిష్కరణలు: ప్రిన్సిపాల్ లక్ష్మణరావు





**మహానంది, పల్లె వెలుగు మార్చి 28:**

విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రయోగాత్మక విద్య ద్వారా వినూత్న ఆవిష్కరణలు చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు పేర్కొన్నారు.శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆధ్వర్యంలో మూడు రోజుల కమ్యూనిటీ అవుట్‌రీచ్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మణరావు మాట్లాడుతూ...విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా శక్తి పెరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు ఈ ప్రాజెక్టుల రూపకల్పనలో 'ఫా రోబోటిక్స్ లిమిటెడ్' నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి, సాంకేతిక మెళకువలను నేర్పించారు.జెడ్పీ హైస్కూల్, కేజీబీవీ 100 మంది విద్యార్థులు పాల్గొని, తమ ప్రతిభతో 10 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా మొమెంటోలు, మెడల్స్,ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ పీర్ బాషా, సైన్స్ ఉపాధ్యాయులు ఆసిఫా.



# నెరవాడలో ఉత్సాహంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు





**పాణ్యం మార్చి 28 పల్లె వెలుగు:**

మండలం పరిధిలోని నెరవాడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ శ్రీ రామాంజనేయ స్వామి తిరుణాల పర్వదినాన్ని పురస్కరించుకుని దాతల సహకారంతో నిర్వహిస్తున్న సీనియర్ సైజ్ ఎద్దుల బల ప్రదర్శన పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభించారు.పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి ముఖ్య అతిథిదులుగా విచ్చేసి ఈ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటివి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రైతుల జీవితంలో అంతర్భాగమైన పశువుల శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే ఈ పోటీలు యువతకు స్ఫూర్తినిస్తాయని, గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తిలకించి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.గ్రామ రైతు సంఘం సభ్యులు మాట్లాడుతూ సీనియర్ వృషభరాజముల ప్రదర్శన పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 6 జతల ఎద్దులు పాల్గొన్నాయని వారు తెలిపారు.వాటిలో మొదటి బహుమతి బోరెడ్డి కేశవరెడ్డి కొట్టాల వృషభాలు నిర్ణీత సమయంలో 2189.9 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచి రూ.1,00,000 కైవసం చేసుకున్నాయి,రెండవ బహుమతి శివకృష్ణ యాదవ్ ప్రొద్దుటూరు వృషభలు నిర్ణీత సమయంలో 2119.10 అడుగుల దూరాన్ని లాగి రెండవ స్థానంలో నిలిచి రూ.80,000 కైవసం చేసుకున్నాయి,మూడవ బహుమతి ఆదిల్ కమలాపురం వృషభాలు నిర్ణీత సమయంలో 1204.9 అడుగుల దూరాన్ని లాగి మూడవ స్థానంలో నిలిచి రూ. 60,000 కైవసం చేసుకున్నాయి,రామ సుబ్బారెడ్డి హుస్సేనాపురం వృషభలు నాలుగో బహుమతి రూ.40,000, ఇంద్రసేనారెడ్డి బేతంచర్ల వృషభాలు ఐదో బహుమతి రూ20,000. నాగేశ్వర్ రెడ్డి ఏ కోడూరు వృషభాలు ఆరో బహుమతి రూ.10,000 కైవశం చేసుకున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమరసింహారెడ్డి, నారాయణరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి,టిడిపి మండల కన్వీనర్ జయరామిరెడ్డి, రామ పుల్లారెడ్డి,శివశంకర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం 'ముఖ్యమంత్రి సహాయ నిధి'

## రూ. 6.56 లక్షల విలువైన జవీ=ఖీ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మార్చి 28:**

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. శనివారం పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన 9 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 6,56,890 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పేద ప్రజలు వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను, ముఖ్యంగా సీ.ఎం.ఆర్.ఎఫ్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ కష్టకాలంలో ఆర్థిక సాయం అందించినందుకు ముఖ్యమంత్రికి మరియు చొరవ తీసుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యరంగంపై రాష్ట్ర సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ



**విజయవాడ, 28 మార్చ్ పల్లె వెలుగు**

విజయవాడలో ఆరోగ్య రంగానికి సంబంధించిన ముఖ్యమైన చర్చలకు వేదికగా నిలిచే రాష్ట్ర స్థాయి సెమినార్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక (జేవీవీ), ప్రజారోగ్య వేదిక, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ, యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, యునైటెడ్ విలేజ్ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్, నేషనల్ హెల్త్ మిషన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీలు సంయుక్తంగా ఈ సెమినార్‌ను నిర్వహిసున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బాలోత్సవ భవన్‌లో జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు మరియు ఇతర సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సెమినార్ ఏప్రిల్ 5న విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడనుండగా, "ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యరంగం తీరుతెన్నులు పరిణామాలు" అనే ప్రధాన అంశంపై విస్తృత చర్చలు జరగనున్నాయి. రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థలో జరుగుతున్న మార్పులు, ప్రజలకు అందుతున్న సేవల స్థితి, ప్రభుత్వ విధానాలు, ప్రైవేటీకరణ ప్రభావం వంటి అంశాలను లోతుగా విశ్లేషించడం ఈ సెమినార్ లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. సెమినార్‌లో ఐదు ముఖ్య సెషన్లు నిర్వహించబడనున్నాయని పేర్కొన్నారు. మొదటి సెషన్‌లో జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు అధ్యక్షతన, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మరియు పూర్వ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పి.వి. రమేష్ ప్రధాన ఉపన్యాసం ఇవ్వనున్నారు. ఆయన ప్రసంగంలో రాష్ట్ర ఆరోగ్య రంగంలో గతంలో జరిగిన మార్పులు, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు సవాళ్లు వంటి అంశాలు ప్రాధాన్యం పొందనున్నాయి. రెండవ సెషన్‌లో ఔషధరంగంపై ప్రత్యేక చర్చ జరుగుతుంది. "ఔషధరంగం పరిణామాలు, పెరుగుతున్న ప్రజావసరాలు" అనే అంశంపై ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. కామేశ్వరరావు అధ్యక్షతన, ఆల్ ఇండియా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ కన్ఫెడరేషన్ డైరెక్టర్ జనరల్ రావి ఉదయ్ భాస్కర్ ప్రసంగిస్తారని తెలిపారు. ఔషధాల ధరలు, అందుబాటు, నాణ్యత వంటి అంశాలు ఈ సెషన్‌లో చర్చకు రానున్నాయని వెల్లడించారు. మూడవ సెషన్‌లో "ప్రజారోగ్యం ప్రైవేటీకరణ మౌలిక సదుపాయాలు" అనే అంశంపై చర్చ జరుగుతుందని, దీనిలో జేవీవీ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం. గేయానంద్ అధ్యక్షతన, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ గార్గేయ తెలకపల్లి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి, ప్రైవేట్ రంగం పెరుగుదల, ప్రజలకు ఆరోగ్య సేవల చేరువ వంటి కీలక అంశాలు ఇందులో ప్రధానంగా ప్రస్తావించబడతాయన్నారు. నాలుగవ సెషన్‌లో "జీవనశైలి వ్యాధులు ప్రపంచీకరణ ప్రభావం" అనే అంశంపై చర్చ జరుగుతుందన్నారు. డాక్టర్ ఎ.ఎస్. ప్రసాద్ అధ్యక్షతన, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి. రమణయ్య ప్రసంగిస్తారని, ప్రస్తుతం పెరుగుతున్న డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి జీవనశైలి వ్యాధుల కారణాలు, నివారణ మార్గాలు ఈ సెషన్‌లో వివరిస్తారని పేర్కొన్నారు. చివరిగా ఐదవ సెషన్‌లో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ. పూర్ణానంద్ పర్యవేక్షణలో పై హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ నిర్వహించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే ఈ నైపుణ్యం ప్రజలకు ఎంత అవసరమో తెలియజేయడం ఈ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఉదయం 9:30 నుంచి 10:30 వరకు రిజిస్ట్రేషన్ జరుగుతుందని, అనంతరం జేవీవీ రాష్ట్ర హెల్త్ సబ్ కమిటీ కన్వీనర్ వి. రాజగోపాల్ సభను ప్రారంభిస్తారు. ఈ సెమినార్‌కు ఆరోగ్య రంగ నిపుణులు, వైద్యులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై చర్చల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర నాయకులు, ప్రజారోగ్య వేదిక ప్రతినిధులు, యూనియన్ నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని, ఆరోగ్య రంగంలో ఉన్న సమస్యలను ప్రజల ముందుకు తీసుకువచ్చి, సమగ్ర పరిష్కారాల కోసం ఈ సెమినార్ ఒక ముఖ్యమైన వేదిక అవుతుందని అభిప్రాయపడ్డారు.

# వీరభద్ర డైగ్నోష్టిక్స్‌ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**28 మార్చ్ సదాశివపేట పట్టణం పల్లె వెలుగు**





సదాశివపేట పట్టణం, బైపాస్ రోడ్ బుధవారం మార్కెట్ రోడ్ పరిసర ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ వీరభద్ర డైగ్నోస్టిక్స్" కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా ఘనంగా రిబ్బన్ కట్ చేసి డైగ్నోస్టిక్ సెంటర్‌ను ప్రారంభించి, నిర్వాహకులు పి. ప్రశాంత్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో అవసరమని, అలాంటి సేవలను స్థానిక స్థాయిలో అందించేందుకు కొత్తగా ప్రారంభించిన ఈ డైగ్నోస్టిక్ సెంటర్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తక్కువ సమయంలో పరీక్షలు చేయించుకునే అవకాశాలు పెరగడం అభినందనీయమన్నారు. అలాగే, పట్టణంలో వైద్య సదుపాయాలు మరింత విస్తరించడం ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆరోగ్య సేవలు అందరికి చేరువకావాలనే లక్ష్యంతో ఇలాంటి కేంద్రాలు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు.ఈ కార్యక్రమంలో డైగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు ప్రశాంత్, రవి స్థానిక నాయకులు కౌన్సిలర్ వైద్యం పవన్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, మనోజ్, తాలెల్మ రాము, వెంకట్, బంటు రాజు, శివ, వడ్ల సతీష్, రాగంవేణు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రారంభోత్సవ వేడుకలో స్థానిక ప్రజలు, అభిమానులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు కూడా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# రాజధాని అమరావతి చట్టబద్ధతపై వైఎస్ షర్మిల కౌంటర్



**అమరావతి, మార్చి 28 పల్లె వెలుగు:**

మరి వాటి సంగతేంటని చంద్రబాబుకు సూటి ప్రశ్న .రాజధాని అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. రాజధాని అమరావతిచట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. శనివారం ఏపీ అసెంబ్లీ లో చట్ట సవరణ తీర్మానంపై ప్రత్యేక సమావేశం నిర్వహించడంపై ఆమె ట్విట్టర్ వేదిక ద్వారా స్పందించారు. చట్టబద్ధతకు సెక్షన్ 5 సవరణకు కేంద్రాన్ని కోరడం న్యాయబద్ధమేనని పేర్కొన్నారు. మళ్లీ జగన్ లాంటోళ్లు వస్తే అని ముందుచూపు ఉండడం మీ విజన్ కి నిదర్శనం అనుకున్నా, రాజధాని కోసం విభజన చట్టంలో పెట్టిన సెక్షన్ 94(3) సంగతేంటని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. సెక్షన్ 94(3) కింద అమరావతి ఫండ్స్ అడిగేందుకు తీర్మానం ఎందుకు చేయడం లేదని , గెజిట్‌తోనే అమరావతి గెయిన్ అవుతుందా ? ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత కేంద్రానిదే అని నరేంద్ర మోదీకి తెలియదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంతైతే అంత కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే అనే క్లాజ్ సెక్షన్ 94(3డీ) చదవలేదా ? . కేంద్రం చేస్తున్న మోసంపై అసెంబ్లీ తీర్మానం వద్దా ? నిధులు హక్కుగా ఇవ్వాల్సిందేనని తీర్మానం ఎందుకు చేయడం లేదని నిలదీశారు. విభజన చట్టానికి కేంద్రం తూట్లు పొడుస్తుంటే అసెంబ్లీ వేదికగా తీర్మానం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అమరావతి నిర్మాణానికి పట్టే రూ.1 లక్ష కోట్లు ప్రజల నెత్తిమీద వేస్తారా . ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన సంధిస్తున్న ప్రశ్నలపై కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# నారాయణపురంలో అంకూర్ సీడ్స్ క్షేత్ర ప్రదర్శన






**కేసముద్రం, మార్చి 28 పల్లె వెలుగు**

నారాయణపురం గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన రైతు బాదావత్ వెంకన్న చేనులో అంకూర్ విత్తన కంపెనీ తరపున మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్ మాట్లాడుతూ అంకూర్ కంపెనీలో ఆదిత్య రకం మొక్కజొన్న మంచి విత్తనమని రైతులకు మొక్కజొన్న దిగుబడి గురించి వివరించారు. ఆదిత్య రకంతో పాటు అంకూర్ కంపెనీలో భాస్కర, భాను అనే మొక్కజొన్న రకాలు కూడా ఉన్నాయని, రైతులకు మంచి దిగుబడి వచ్చే విత్తనాలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. అంకూర్ విత్తనాలు వాడకం వల్ల రైతులకు మంచి దిగుబడులతో పాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం రైతు బాదావత్ వెంకన్నను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మందుల పిచికారిలో డ్రోన్ ల వాడకం వల్ల రైతులకు లాభం: డిఏఓ సరిత

**కేసముద్రం, మార్చి 28 పల్లె వెలుగు**

వ్యవసాయ పంటల సంరక్షణలో మందుల పిచికారి కోసం డ్రోన్ లను ఉపయోగించడం ద్వారా రైతులకు మేలని జిల్లా వ్యవసాయాధికారిణి భూక్య సరిత అన్నారు. శనివారం మహబూబాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ రావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్నలతో కలిసి ధన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు రైతులకు డ్రోన్ ద్వారా పిచికారి చేసే యంత్రాలను పరిశీలించి, సొసైటీ నిర్వాహకులు, డ్రోను ఆపరేటర్ తో ఇప్పటివరకు డ్రోన్ ద్వారా పిచికారి చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ ఆపరేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రోన్ తో రైతుల పంట క్షేత్రాలలో పిచికారి చేసేటప్పుడు




తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు సాధారణంగా పిచికారి చేసే పంపులతో పిచికారి చేస్తే శారీరక శ్రమ ఎక్కువగా ఉంటుందని, పిచికారి ఖర్చులు ఎక్కువగా ఉంటాయని, రైతులు పిచికారి చేసే సమయంలో సరైన మాస్కులు, హెల్మెట్లు వాడకపోవడం, ఆప్రాన్లు తొడగకపోవడం, చేతులకు గ్లౌజులు వాడకపోవడంతో మందు శరీరంలోకి వెళ్లడం వలన అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు. కావున రైతు సోదరులు ఆధునిక పద్ధతులను పాటించి, డ్రోన్లతో పిచికారీ చేస్తే ఖర్చులను తగ్గించి, కరెక్టు డోసు పంటలపై పిచికారి చేయడంతో పురుగులను, తెగుళ్లను సమర్ధవంతంగా నివారించవచ్చని తెలిపారు. అలాగే సొసైటీలో ఉన్న యూరియా నిల్వలు, యూరియా యాప్ ద్వారా యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి చాయా రాజ్, వ్యవసాయ విస్తరణ అధికారి ధారావత్ రాజేందర్, సొసైటీ సిబ్బంది, డ్రోన్ పైలెట్లు రైతులు పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్ పనులు వెంటనే ప్రారంభించాలి

**పర్చూరు (గుంటూరు) మార్చి 28 పల్లె వెలుగు**

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని అలాగే పనులు వెంటనే ప్రారంభించాలని నల్లమడ రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన పర్చూరు లోని బమ్మల సెంటర్ సమీపంలో నల్లమడ ప్రాంత రైతులు, నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమడ రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘ ఆందోళన అనంతరం ప్రభుత్వం భూసేకరణకు అవసరమైన 113 కోట్లలో 11 కోట్లు ఇచ్చారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెదనందిపాడు మండలంలో ని గ్రామాలకు, పర్చూరు మండలం లోని గ్రామాలకు గజిట్ నోటిఫికేషన్ ఇచ్చి భూసేకరణ పూర్తి చేసి పనులు మొదలు పెట్టాలని కోరారు. గుంటూరు ఛానల్ పొడిగింపు వల్ల ప్రజల తాగునీటికి, రైతుల



వ్యవసాయ అవసరాలకు నీరు అందుతుందని తెలిపారు. త్వరగా పూర్తి చేయాలని వివరించారు. అలాగే మొక్కజన్న కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించి 2.400 ప్రభుత్వ కనీస మద్దతు ధరకు కాకుండా స్వామినాథన్ కమిషన్ సిఫార్సుకు అనుగుణంగా రూ. 2928 మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశీ దిగుమతులను వెంటనే ఆపాలని చెప్పారు. శనగ కొనుగోళ్లకు సంబంధించి విదేశీ దిగుమతులను ఆపి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 5875 కాకుండా దానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సు అనుగుణంగా 7500 మద్దతు ధర కల్పించాలని కోరారు. శనగ కు డీస్టోన్ మిషన్ లను కొనుగోలు కేంద్రాలు వద్ద ఏర్పాటు చేయాలి తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో నలమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజ్ మోహన్ రావు, కోటా హరిబాబు, ఒగ్గిసెట్టి నరసింహులు, వైపె చౌదరి, లాయర్ లావు అంకమ్మ చౌదరి, అడుసుమిల్లి జగన్నాథం , నాయుడు సుబ్బారావు, అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, చినసంచచదిపాడు పున్నయ్య, కొల్లా నిర్మల, మంజూష, రత్నకుమారి, గోరంట్ల బుచ్చయ్య, భాస్కరరావు, నల్లమడ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథపై బీఆర్ఎస్‌కు సీతక్క కౌంటర్

**హైదరాబాద్, మార్చి 28 పల్లె వెలుగు:**

పనులు పూర్తి కాలేదని ఆరోపణ. నిధుల విషయంలో కేంద్రం ప్రశ్నలు. వేసవికి తాగునీటి సమస్యల నివారణకు చర్యలు. మిషన్ భగీరథ అమలుపై బీఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని మంత్రి దానసరి సీతక్క ఆరోపించారు. పనులు పూర్తికాకపోయినా 100 శాతం పూర్తి చేశామని చెప్పడం ద్వారా కేంద్రం, రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్వహణలో విఫలమైందని మంత్రి పేర్కొన్నారు. అసలు పనులు పూర్తి కాకపోయినా పూర్తి అయినట్లు చూపించడం వల్ల ప్రస్తుతం నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించినప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని అదనపు నిధులు కోరితే, కేంద్రం “ఇంకా ఎందుకు నిధులు?” అని ప్రశ్నిస్తున్నదని మంత్రి వెల్లడించారు. ఇది గత ప్రభుత్వ వైఫల్యాల ఫలితమని విమర్శించారు ఇప్పటికీ మిషన్ భగీరథ పనులు కొనసాగుతున్నాయని, గతంలో జరిగిన లోపాలను సరిదిద్దే పనిలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ప్రాజెక్ట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు నిరంతర తాగునీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం, అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మొత్తంగా మిషన్ భగీరథపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయకుండా, వాటిపై ఫోటోలు ముద్రించాలని అడగడం ఎంతవరకు



సమంజసం అని ప్రశ్నించారు. పేద ప్రజలకు అవసరమైన ఆహార భద్రతను కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ విధానం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులను కాపాడటంలో ఎలాంటి రాజీ పడబోమని సీతక్క స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలను సాధించేందుకు అవసరమైతే కేంద్రంపై మరింత ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం పోరాటం కొనసాగిస్తామని ఆమె హామీ ఇచ్చారు. మొత్తానికి కేంద్ర ప్రభుత్వ విధానాలపై రాష్ట్ర నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం మరింత చర్చలు, చర్యలు అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఉచిత పశు వైద్య శిబిరం

**మార్కెట్ యాడ్ చైర్మన్ కురువ మల్లయ్య**

**మండల కన్వీనర్ ఖాసిం వలి**







**నందవరం పల్లె వెలుగు మార్చి 28**

నందవరం మండలంలో పెద్దకొత్తిలి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దకొత్తలి గ్రామంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు పశువులకు మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ కురువ మల్లయ్య, మండల కన్వీనర్ ఖాసీం వలి, విరేష్ సూరి సోమన్న సుందర్రాజు ఏడి ఆచారి డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు అదేవిధంగా గొర్రెలకు దివార్మింగ్ మందులు పంపిణీ చేశారు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పెద్దిరెడ్డి , వడ్డే గోపాల్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దళితుల భూములపై నిర్లక్ష్యం తగదు

**తహశీల్దార్‌కార్యాలయం సిపిఎం నాయకులు కారెం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ధర్నా**



**అల్లవరం తుమ్మలపల్లి, పల్లె వెలుగు మార్చి 28**

తుమ్మలపల్లి గ్రామ దళితులకు కొమరగి పట్నంలో ప్రభుత్వం ఇచ్చిన భూములు ఆక్రమణపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు పాల్గొని అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గత నెలలో ఇదే సమస్యపై ఆందోళన చేపట్టినప్పుడు, భూముల వివరాలు తమ వద్ద అందుబాటులో లేవని తహశీల్దార్ చెప్పడం అత్యంత హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వ రికార్డులు నిర్వహించాల్సిన బాధ్యత కలిగిన అధికారి, సమాచారం లేదనడం ఆయన అజ్ఞానమో లేదా ఆక్రమణదారులను కాపాడే ప్రయత్నమో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి దళితులకు న్యాయం చేయకుండా తహశీల్దార్ తాత్సారం చేయడం సరికాదన్నారు. ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతూ బాధితులను వేధించడం ఒక ప్రభుత్వ అధికారికి తగదని వెంకటేశ్వరరావు విమర్శించారు. జాతీయ ఎస్సి కమిషన్ ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసినా, స్థానిక రెవెన్యూ యంత్రాంగంలో చలనం లేకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్న అల్లవరం తహశీల్దార్‌పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రలోభాలకు తావివ్వకుండా, ఆక్రమణకు గురైన దళితుల భూములను తక్షణమే స్వాధీనం చేసుకుని అసలైన లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ఈ సమస్యపై జాతీయ కమిషన్‌కు తుమ్మలపల్లి గ్రామ దళితులు ఆశ్రయించగా తక్షణం సమస్య పరిష్కారం చేయాలని దళితుల భూములపై సమగ్ర విచారణ చేపట్టి నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కి నోటీసులు ఇచ్చిందన్నారు. జాతీయ్య ఎస్సి కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకమైన నివేదికను కలెక్టర్‌కు పంపాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక కార్యాలయంలో తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో బాధిత కుటుంబాలకు చెందిన సిహెచ్.వీరప్రసాద్, బల్ల శ్రీనివాస్, యలమంచిలి మోహనరావు, కుంచె రెడ్డిబాబు, కాట్రూ సత్యనారాయణ, కుసుమే మణిరత్నం యల మంచిలి రమేష్‌బాబు, గెడ్డం రవికుమార్, పరమట శ్రీను, కుంచె సురేష్, కుంచె రెడ్డి, యలమంచిలి శ్రీను, శెట్టిబత్తుల సురేష్, ఉల్లూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకూ కరెంటు తిరకాసు



గుంటూరు పల్లె వెలుగు మార్చి 28

ఏ తరగతి వినియోగదారులకూ విద్యుత్ చార్జీల పెంపు లేదని, 2024-25 ట్రూఅప్ చార్జీల భారాన్ని కూడా నివారించామంటూ 2026-27 టారిఫ్ ఆర్డర్ విడుదల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఛైర్మన్ ప్రకటించడం ప్రజలకు ఊరటగా అనిపిస్తుంది. కానీ, విద్యుత్ వినియోగదారులకు ట్రూఅప్, టారిఫ్ భారాలు మోపకపోయినా ఇంధన సర్దుబాటు చార్జీలు మాత్రం కొనసాగుతాయని చెప్పడంతో ప్రమాదం పొంచివుందని తేలింది. కొన్నేళ్లుగా వినియోగదారుల నుంచి ప్రతినెలా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ఎలాంటి విచారణ నిర్వహించకుండానే యూనిట్‌కు 40 పైసలకు మించకుండా వసూలు చేసిన విషయం తెలిసిందే. ఇక నుంచి ఈ 40 పైసలకు పరిమితం కాకుండా ఎంతైనా పెంచి వసూలు చేసుకోవచ్చునని ఇటీవల నియంత్రణ మండలి ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే! డిస్కమ్‌లు 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.17,508.17 కోట్ల రెవెన్యూ లోటును ప్రతిపాదించగా ఎపిఇఆర్‌సి రూ.15,790.57 కోట్లకు అనుమతించింది. ఈ లోటును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వెల్లడించింది. సమయ ఆధారిత (టైం ఆఫ్ డే) వేళల ధరలు మార్చేందుకు, సోలార్ రూఫ్ టాప్ వినియోగదారులకు నాన్ టెలిస్కోపిక్ పద్ధతిలో బిల్లింగ్ చేసేందుకు, గ్రీన్ పవర్ కేటగిరి తొలగించడానికి డిస్కమ్‌లు ప్రతిపాదనలను తిరస్కరించడం వరకు సానుకూల విషయాలే. ఇదిలా వుండగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు అప్పు తెచ్చుకోవడానికి కేంద్రం విధించిన షరతులకు అంగీకరించి, ప్రభుత్వ కార్యాలయాలకు, సంస్థలకు స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయాలని అంతకు రెండు రోజులముందు మార్చి 23న ప్రభుత్వం జిఓ 22ను జారీ చేయడం వినియోగదారులపై దొంగ దెబ్బ లాంటిది. సాధారణ వినియోగదారులందరికీ స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయడానికి ముందు ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు వాటిని బిగించాలని జిఓలో పేర్కొనడం ద్వారా ఇకపై రాష్ట్రమంతటా స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తారన్నది సుస్పష్టం. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలను ఆయా శాఖాధిపతుల (హెచ్‌ఒడి), వేతన చెల్లింపు అధికారుల (డిడిఒ) వారీ స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను బిగించాలని, చెల్లించిన డబ్బు మేరకు కరెంటు వినియోగించాక రీఛార్జి చేయకపోతే డిస్కనెక్ట్ చేయాలని జిఓలో ఆదేశించడం దారుణం. ఎన్నో ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించని పరిస్థితి అనుభవైకమే! కనుక ప్రీ పెయిడ్ మీటర్లు బిగించాక బిల్లుల చెల్లింపు తేడా వస్తే విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, తుపాను షెల్టర్లు తదితర సామూహిక ప్రజా వినియోగ భవనాలకు హఠాత్తుగా కరెంటు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. విద్యార్థులు, ఆయా తరగతుల ప్రజలు కష్టాలపాలవుతారు. గతంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఉద్యమాలు, ఆందోళనలు చేయడమే గాక హైకోర్టులో కేసు కూడా దాఖలు చేసిన విషయం వారు మర్చిపోయినా జనానికి గుర్తుంటుంది. ప్రతిపక్షంలో ఉండగా వాటిని వ్యతిరేకించిన వారు అధికారానికి వచ్చాక ఇలా ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడటం తగదు. విద్యుత్‌రంగ సమర్థతను పెంచడానికి సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రజలను మభ్యపెట్టిన ప్రభుత్వ అసలు నైజం ఈ జిఓతో బట్టబయలైంది. ప్రజలపై విద్యుత్ భారాలు వేయడంలోనూ, స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల విషయంలోనూ గత వైసిపికి, ఇప్పటి టిడిపి కూటమి ప్రభుత్వానికి ఏమీ తేడా లేదని ప్రజలు అర్థం చేసుకుంటారు. అదానీ నుండి సెకి ద్వారా విద్యుత్ కొనుగోలులో గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు అమెరికాలో కేసులు నమోదైనా ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు సరికదా ఇటీవల సరఫరాకు ఉత్తర్వులివ్వడం దాన్ని మరింత బలపరుస్తోంది. కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చడం, కేంద్ర బిజెపి సర్కారుకు లొంగివుండడంలో దొందూ దొందే అన్నది జనవాక్యం. ఏది ఏమైనా ప్రజలకు తీవ్ర హాని కలిగించే స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లపై నిర్ణయాన్ని, జిఓ 22ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. వెంటనే ప్రజలు రోడ్డెక్కకపోయినా అసంతృప్తి రాజుకొని ఏదో ఒకనాటికి ఉద్యమ జ్వాలగా ఎగుస్తుంది. తస్మాత్ జాగ్రత్త!

# 108 వాహనంలో ప్రసవం

తల్లి బిడ్డ క్షేమం.



రుద్రవరం. పల్లె వెలుగు మార్చి 28:

రుద్రవరం 108 వాహనంలో ప్రసవం జరిగి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 వాహనం ఈఎంటి ఎల్ శ్రీనివాసులు, పైలట్ నాగరాజు తెలిపారు. వారు మాట్లాడుతూ రుద్రవరం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన జయలక్ష్మి అనే మహిళ ప్రసవవేదనతో బాధపడుతుండగా వారి బంధువులు 108 వాహనానికి సమాచారం అందించారు అన్నారు. దీంతో అక్కడికి చేరుకొని వారిని వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా మార్గమధ్యలో మహిళ ప్రసవం అయిందన్నారు. దీంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారన్నారు. వీరిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేర్పించడం జరిగిందని 108 సిబ్బంది తెలిపారు.

# సొసైటీల చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను ఆప్కోలో విలీనం చేయొద్దు





జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ కి వినతి బుట్టా రేణుక

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 28

ఎమ్మిగనూరు ప్రాంతానికి చెందిన వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీల చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో)లో విలీనం చేయాలనే ప్రతిపాదనను తక్షణమే పునఃపరిశీలించి నిలిపివేయాలని కోరుతూ, కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, ఐఏఎస్ ని మరియు గౌరవ సంయుక్త కలెక్టర్ నూరుల్, ఐఏఎస్ ని కలిసి ఈరోజు అధికారిక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ, ఎమ్మిగనూరు వీవర్స్ సొసైటీల చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను ఆప్కోలో విలీనం చేయడం అనేది చేనేతల అస్తిత్వం, స్వావలంబన, ఆర్థిక స్థిరత్వంపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని స్పష్టం చేశారు. స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ మాచాని సోమప్ప తమ దూరదృష్టితో ఏర్పాటు చేసిన వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలు చేనేతలకు స్వయం ఆధారిత వ్యవస్థను అందించాయని, వేలాది కుటుంబాలకు స్థిరమైన ఉపాధి కల్పించాయని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థను బలోపేతం చేయాల్సిందే గానీ విలీనం ద్వారా బలహీనపరచకూడదని తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆప్కోలో లాభదాయకంగా కొనసాగుతున్న సొసైటీలను విలీనం చేయడం వల్ల చేనేత కుటుంబాలకు నష్టం కలుగుతుందని, ఇది సమర్థవంతమైన నిర్ణయం కాదని పేర్కొన్నారు. ఆప్కో ప్రధానంగా మార్కెటింగ్ వ్యవస్థగా పనిచేస్తుందని, సొసైటీల నుండి చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి మార్కెటింగ్ చేయడం ద్వారా సహాయం చేయవచ్చుని, అలాంటప్పుడు విలీనం అవసరం లేదని వివరించారు. ఎమ్మిగనూరు చేనేత ఉత్పత్తులు దేశ విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నేపథ్యంలో, ఈ వ్యవస్థను కాపాడటం అత్యవసరమని అన్నారు. విలీన ప్రక్రియ అమలులోకి వస్తే స్థానిక స్వయం నియంత్రణ తగ్గిపోవడం, నిర్ణయాలు కేంద్రీకృతమవడం వల్ల వీవర్స్‌కు అవసరమైన తక్షణ సహాయం ఆలస్యం అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా, స్థానికంగా అభివృద్ధి చెందిన ప్రత్యేక నైపుణ్యాలు, సంప్రదాయాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, సొసైటీల ఆస్తులు, నిధులు, మౌలిక వసతులు ఆప్కో పరిధిలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడితే చేనేతల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని తెలిపారు. ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలను స్వతంత్రంగా కొనసాగించడం ద్వారానే చేనేతల ఆర్థిక స్థిరత్వం, స్వాభిమానం, జీవనోపాధి కాపాడబడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేనేతల అభివృద్ధి కోసం నేరుగా ఆర్థిక సహాయం, ముడిసరుకు సబ్సిడీలు, మార్కెటింగ్ మద్దతు, డిజైన్ అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనను సంప్రదిస్తూ, సహకార సంఘాల చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను ఆప్కోలో విలీనం చేసే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని, చేనేత సంఘ సభ్యులు మరియు స్థానిక భాగస్వాములతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరపాలని, ప్రస్తుత సహకార వ్యవస్థను రద్దు చేయకుండా దానిని బలోపేతం చేసే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని వినతిపత్రం ద్వారా కోరినట్లు తెలిపారు. చేనేతల సమస్యలను పరిగణలోకి తీసుకుని, ఎమ్మిగనూరు హ్యాండ్లూమ్ సంప్రదాయాన్ని సంరక్షించే విధంగా జిల్లా అధికారులు సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు చేనేతల అస్తిత్వాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆప్కోలో విలీనం ప్రతిపాదనను నిలిపివేయాలని బుట్టా రేణుక గట్టిగా విజ్ఞప్తి చేశారు.

# సౌర శక్తి వినియోగానికి పిలుపు ఇచ్చిన బండి సంజయ్

కరీంనగర్, మార్చి 28 పల్లె వెలుగు

ఇంటిపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు. ప్రజాప్రతినిధులు ముందుండాలని సూచన శక్తి స్వావలంబన లక్ష్యంగా కేంద్ర చర్యలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు తన కరీంనగర్ నివాసంలో సౌర ప్యానెల్స్‌ను ఏర్పాటు చేశారు. పునర్వినియోగ శక్తి వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రజాప్రతినిధి తమ ఇళ్లపై సౌర ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, సర్పంచ్‌ల నుండి అన్ని స్థాయిల నాయకులు ముందుండాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచడంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సౌర శక్తి వినియోగం కేవలం విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడమే కాకుండా, దేశాన్ని శక్తి పరంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లే ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. దీని ద్వారా భారత్ ఎనర్జీ సెక్యూరిటీ సాధించగలదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఒక కోటి ఇళ్లలో సౌర విద్యుత్ ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ పథకం కింద కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లభించే అవకాశం ఉందని తెలిపారు. అలాగే రూ.30 వేల నుండి రూ.78 వేల వరకు సబ్సిడీ అందించబడుతుందని, 80 శాతం వరకు రుణ సదుపాయం కూడా అందుబాటులో ఉందని పేర్కొన్నారు.



ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు కూడా సులభంగా సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రూఫ్‌టాప్ సౌర ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా విద్యుత్ బిల్లులు గణనీయంగా తగ్గుతాయని, భవిష్యత్తులో విద్యుత్ కొనుగోలు చేసే స్థితి నుంచి విక్రయించే స్థితికి ప్రజలు చేరుకుంటారని మంత్రి తెలిపారు. సౌర శక్తి భవిష్యత్తు అని, అందరూ దీని వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.

# భార్య మృతి తట్టుకోలేక భర్త హఠాన్మరణం

ఉదయం ఆమె మధ్యాహ్నం అతను

మాధవరంలో శోక సంద్రమైన ప్రజానీకం

నల్లగొండ జిల్లాలో ఘటన....

శాలిగౌరారం మార్చి 28 పల్లె వెలుగు

భార్య భర్తలు అంటే ఒకరికొకరు తోడు,నీడ అని,వారి మధ్యనున్న ప్రేమ,ఆప్యాయత అనురాగమే మీరు చచ్చినా బ్రతికినా మీతోనే అని భార్య భర్తలు ఒకరిపై ఒకరు తమపై నున్న ప్రేమను అప్పుడప్పుడు వెలిబుచ్చుతుండటం పరిపాటే. సరిగ్గా ఇటువంటి హృదయ విషాదకర ఘటన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాధవరం (కలాన్)గ్రామంలో చోటు చేసుకుంది.మామిడి ముత్తమ్మ (73)శనివారం ఉదయం 6 గంటలకు అనారోగ్యంతో మృతి చెందింది.కాగా ఆమె మృతిని చూసి తట్టుకోలేని భర్త మామిడి సైదులు(79) 5 గంటల వ్యవధిలోనే అనగా సుమారు ఉదయం 11 గంటల సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు.గమనించిన కుటుంబ సభ్యులు,బంధువులు స్థానిక వైద్యుడుని తీసుకురాగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు.దీనితో కుటుంబ



సభ్యులు,బంధువులు బోరున విలపించగా ఆ గ్రామంలో అయ్యో పాపం అంటూ కన్నీరు మున్నీరు అయ్యారు.కాగా ఆ దశీపతులకు కలిగిన ఏకైక కుమార్తె యాదమ్మ వారికి తలకొరివి పెట్టారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలేవీ

నల్లమడ, గుంటూరు పల్లె వెలుగు మార్చి 28

తెలుగు రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్నను రైతులు సాగు చేసి, ఎకరాకు 30-40 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. గత ఏడాది ప్రభుత్వ సంస్థ మార్క్ ఫెడ్‌తో సంబంధం లేకుండానే బహిరంగ మార్కెట్లో మొక్కజొన్నకు మంచి ధర పలికింది. క్వింటాల్ మొక్కజొన్నకు ప్రభుత్వం రూ.2400 కనీస మద్దతు ధరగా ప్రకటించింది. ఆ రేటుకు కొనేవారెవరూ లేరు. మొక్కజొన్న మద్దతు ధర రూ.2400 వున్నప్పటికీ బయట మార్కెట్లో దళారులకు రూ.1400 నుండి రూ.1700కి అమ్ముకుంటూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది పరిస్థితి మరింత దారుణంగా మారింది. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో బహిరంగ మార్కెట్‌లో దళారీలు రాజ్యమేలుతున్నారు. ప్రభుత్వం మార్కెట్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. మొక్కజొన్నను ఇథనాల్ తయారీలో కూడా వాడతారు. ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెట్రోల్ దిగుమతులు తగ్గించటానికి మొక్కజొన్న నుండి తయారు చేసిన ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపమంటున్నది. ఫలితంగా మొక్కజొన్న అవసరం, డిమాండ్ మరింత పెరిగింది. యుద్ధం వలన పెట్రోలు దిగుమతులు కష్టంగా వుండటంవల్ల మొక్కజొన్న నుండి ఇథనాల్ ఉత్పత్తి మరింత కీలకమైంది. మొక్కజొన్న ఖరీదు తక్కువగా ఉండటంతో ఇథనాల్ తయారీ కంపెనీలు సంతోషంగా వున్నాయి. ఇంకా ధర తక్కువ కావాలని కోరుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా పెద్దఎత్తున మొక్కజొన్నకు మార్కెట్‌లో డిమాండ్ వున్నా రైతుకు ధర రావటం లేదు. పైగా ధర తగ్గుతున్నది. మొక్కజొన్న సాగు చేసిన రైతులకు వ్యాపారస్తులు చుక్కలు చూపిస్తున్నారు. వ్యాపారస్తులు సిండికేటై రైతులను దోపిడీ చేస్తున్నారు. మొక్కజొన్న రైతులను నిలువునా ముంచుతున్నారు. అమెరికా వ్యవసాయానికి వెన్నెముక మొక్కజొన్న అమెరికా వ్యవసాయానికి వెన్నెముక వంటిది. అమెరికా రాజకీయ లాబీలలో మొక్కజొన్న రైతుల పాత్ర ప్రముఖమైనది. అమెరికా ప్రభుత్వ సబ్సిడీలలో సింహభాగం మొక్కజొన్న రైతులదే. ప్రపంచంలోని మొత్తం మొక్కజొన్న ఉత్పత్తిలో దాదాపు 30.99 శాతం వాటాతో, అమెరికా అగ్రస్థానంలో నిలిచింది. హెక్టారుకు 11 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో టర్కీ తర్వాతి స్థానంలో ఉంది. అందుకే మొక్కజొన్న మార్కెట్ కోసం ప్రపంచమంతా గాలిస్తున్నది. హెక్టారుకు 3 మెట్రిక్ టన్నుల ఉత్పాదకతతో భారతదేశం 66వ స్థానంలో ఉంది. భారతదేశంలో వరి, గోధుమల తర్వాత మొక్కజొన్న మూడవ అత్యంత ముఖ్యమైన ధాన్యపు పంటగా ఉంది. దేశంలోని మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఇది సుమారు 10 శాతం వాటాను కలిగి ఉంది. అమెరికాలో మొక్కజొన్న ఉత్పత్తి ఎక్కువగా ఉండటంతో, దిగుమతి చేసుకోమని భారతదేశంపై ఒత్తిడి చాలా ఎక్కువగా వుంది. దిగుమతి సుంకాలు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులను కొనమని బెదిరిస్తూ పోరుకాడుతున్నారు. విదేశాల నుంచి సునామీలా వచ్చిపడుతున్న దిగుమతులతో మన పంటకు కొనుగోలు ధర తగ్గింది. స్వామినాథన్ కమిషన్ ప్రకారం మద్దతు ధర రూ. 2,928 లేకపోయినా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు



ధర రూ.2400 రూపాయలకైనా కొనటం లేదు. పెరుగుతున్న పెట్టుబడులు-తరుగుతున్న ధరలు వ్యవసాయ ఖర్చులన్నీ పెరుగుతున్నాయి. దున్నకం, కలుపులు, ఎరువులు, పురుగు మందులు, రవాణా చార్జీలు, కౌలుతో సహా అన్నీ పెరుగుతున్నాయి. అమెరికా ప్రాంభించిన యుద్ధంతో ఎరువులకు రెక్కలు వచ్చాయి. మొక్కజొన్న, శనగ, వరి పంటలలో నూర్పిడి యంత్రాలను ఉపయోగిస్తున్నారు. మానవ శ్రమకు బదులుగా యాంత్రీకరణ మొదలవటంతో కూలీల పనిదినాలు తగ్గాయి. పెట్టుబడి పెరుగుతున్నది. ఎరువులు, విత్తనాలు, డీజిల్ తదితర ఖర్చులు పెరగడం వల్ల క్వింటాలు మొక్కజొన్న పండించడానికి అయ్యే ఖర్చు కూడా పెరిగింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం సగటు హెక్టార్ సాగు ఖర్చు, రూ.1,18,156. కాగా, క్షేత్ర స్థాయిలో ఇది మరింత ఎక్కువగా ఉంటోంది. రైతుకి ఎంత నష్టం? కనీస మద్దతు ధరను అమలుపరచక పోవడంతో, రైతు క్వింటాల్ మొక్కజొన్న బహిరంగ మార్కెట్లో అమ్మినందున రూ.700 నుంచి రూ.800 వరకూ నష్టపోతున్నాడు. ఎకరానికి రైతుకు న్యాయంగా రావలసిన 30-40 వేల రూపాయలు రావటం లేదు. రైతు చేతిలోంచి దళారీలు, ఇథనాల్ కంపెనీలు కొట్టుకుపోతున్నాయి. పదెకరాలు సాగు చేసిన మొక్కజొన్న రైతు రూ.3 లక్షల నుండి రూ.4 లక్షల వరకు కూడా నష్టపోతున్నాడు. ఈ పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరకు కొంటే రైతుకు కొంతవరకైనా ప్రయోజనం దక్కుతుంది. గత ఆరు సంవత్సరాలుగా మొక్కజొన్న ధరలు పరిశీలిస్తే ఎప్పుడు కూడా ఇంత తక్కువకు అమ్ముడుపోయిన పరిస్థితి లేదు. వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. తీరా పంట చేతికి వచ్చాక రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతున్నది. మొక్కజొన్న మార్కెట్లోకి రావడం మొదలై ఇప్పటికే చాలా కాలం గడిచింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వలన వ్యాపారులు తమ ఇష్టానుసారం ధరలు నిర్ణయిస్తున్నారు. కనీసం ఉత్పత్తి ఖర్చును కూడా తిరిగి రాబట్టుకోలేని పరిస్థితి దాపురించింది. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం (సి2 ప్లస్ 50 శాతం/సమగ్ర వ్యయం ప్లస్ 50 శాతం లాభం) మద్దతు ధర సుమారు రూ.2,928 ఉండాలి. అమెరికా నుండి వచ్చే మొక్కజొన్న ఎక్కువగా జి.ఎం (జన్యు మార్పిడి) రకానికి చెందినది. మన దేశంలో ఒక్క పత్తికి తప్ప మిగతా జన్యుమార్పిడి పంటలకు అనుమతి లేదు. నేరుగా ఆహారంగా వాడటానికి అమెరికాలో కూడా అనేక నియంత్రణలు ఉన్నాయి. మనం ఎటువంటి నియంత్రణ లేకుండా మొక్కజొన్న పంటను దిగుమతి చేసుకుని, మనుషులు, పశువులు ఆహారంగా తీసుకుంటే, ఆ ప్రభావంతో క్యాన్సర్ వస్తే దిక్కెవ్వరు?

ఇథనాల్ తయారీ ప్రక్రియలో మొక్కజొన్న నుండి ఆల్కహాల్‌ను తీసిన తర్వాత మిగిలే పిప్పి పదార్థాన్ని డి.డి.జి.ఎస్ (డిస్టిల్డ్ డ్రైడ్ గ్రెయిన్స్ విత్ సొల్యుబుల్స్) అంటారు. అమెరికా నుండి దిగుమతి చేసుకున్న జి.ఎం మొక్కజొన్న ద్వారా తయారైన ఈ పిప్పిని పశుగ్రాసంగా వాడటం వల్ల వచ్చే నష్టాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మన స్థానిక మొక్కజొన్న నుండి వచ్చే డి.డి.జి.ఎస్ (నాన్ జి.ఎం) పశువులకు మరింత సురక్షితమైనది. ప్రభుత్వం మార్క్ ఫెడ్ సంస్థను రంగంలోకి దింపి రూ.2,400/రూ.2,928తో పాటు రూ.500 రూపాయలు బోనస్‌గా ఇచ్చి రైతులను ఆదుకోవాలి. పూర్తి స్థాయిలో మొక్కజొన్నను కొనుగోలు చేయాలి. విదేశీ దిగుమతులను ఆపి భారత రైతులను రక్షించాలి. అందుకు రైతులు ఉద్యమించాలి.

ఎకరానికి రైతుకు న్యాయంగా రావలసిన 30-40 వేల రూపాయలు రావటం లేదు. రైతు చేతిలోంచి దళారీలు, ఇథనాల్ కంపెనీలు కొట్టుకుపోతున్నాయి. పదెకరాలు సాగు చేసిన మొక్కజొన్న రైతు రూ.3 లక్షల నుండి రూ.4 లక్షల వరకు కూడా నష్టపోతున్నాడు. ఈ పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరకు కొంటే రైతుకు కొంతవరకైనా ప్రయోజనం దక్కుతుంది. గత ఆరు సంవత్సరాలుగా మొక్కజొన్న ధరలు పరిశీలిస్తే ఎప్పుడు కూడా ఇంత తక్కువకు అమ్ముడుపోయిన పరిస్థితి లేదు. వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. తీరా పంట చేతికి వచ్చాక రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతున్నది. మొక్కజొన్న మార్కెట్లోకి రావడం మొదలై ఇప్పటికే చాలా కాలం గడిచింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వలన వ్యాపారులు తమ ఇష్టానుసారం ధరలు నిర్ణయిస్తున్నారు. కనీసం ఉత్పత్తి ఖర్చును కూడా తిరిగి రాబట్టుకోలేని పరిస్థితి దాపురించింది. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం (సి2 ప్లస్ 50 శాతం/సమగ్ర వ్యయం ప్లస్ 50 శాతం లాభం) మద్దతు ధర సుమారు రూ.2,928 ఉండాలి. అమెరికా నుండి వచ్చే మొక్కజొన్న ఎక్కువగా జి.ఎం (జన్యు మార్పిడి) రకానికి చెందినది. మన దేశంలో ఒక్క పత్తికి తప్ప మిగతా జన్యుమార్పిడి పంటలకు అనుమతి లేదు. నేరుగా ఆహారంగా వాడటానికి అమెరికాలో కూడా అనేక నియంత్రణలు ఉన్నాయి. మనం ఎటువంటి నియంత్రణ లేకుండా మొక్కజొన్న పంటను దిగుమతి చేసుకుని, మనుషులు, పశువులు ఆహారంగా తీసుకుంటే, ఆ ప్రభావంతో క్యాన్సర్ వస్తే దిక్కెవ్వరు? ఇథనాల్ తయారీ ప్రక్రియలో మొక్కజొన్న నుండి ఆల్కహాల్‌ను తీసిన తర్వాత మిగిలే పిప్పి పదార్థాన్ని డి.డి.జి.ఎస్ (డిస్టిల్డ్ డ్రైడ్ గ్రెయిన్స్ విత్ సొల్యుబుల్స్) అంటారు. అమెరికా నుండి దిగుమతి చేసుకున్న జి.ఎం మొక్కజొన్న ద్వారా తయారైన ఈ పిప్పిని పశుగ్రాసంగా వాడటం వల్ల వచ్చే నష్టాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మన స్థానిక మొక్కజొన్న నుండి వచ్చే డి.డి.జి.ఎస్ (నాన్ జి.ఎం) పశువులకు మరింత సురక్షితమైనది. ప్రభుత్వం మార్క్ ఫెడ్ సంస్థను రంగంలోకి దింపి రూ.2,400/రూ.2,928తో పాటు రూ.500 రూపాయలు బోనస్‌గా ఇచ్చి రైతులను ఆదుకోవాలి. పూర్తి స్థాయిలో మొక్కజొన్నను కొనుగోలు చేయాలి. విదేశీ దిగుమతులను ఆపి భారత రైతులను రక్షించాలి. అందుకు రైతులు ఉద్యమించాలి.

# రథోత్సవానికి నాలుగు రోజులేడ ఎక్కడ చెత్త అక్కడే, దుర్వాసన విరజిమ్ముతోంది



చెత్తతో నిండిన గజ్జహల్లి





హోళగుంద పల్లె వెలుగు మార్చి 28

మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో శ్రీ పోతలింగేశ్వర స్వామి రథోత్సవానికి ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉండగా, గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితి దారుణంగా మారింది. ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ గ్రామస్తులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోంది. ప్రధాన వీధులు, దేవాలయం పరిసర ప్రాంతాలు శుభ్రం చేయకపోవడంతో భక్తులకు ఇబ్బందులు కలిగే పరిస్థితి నెలకొంది. రథోత్సవం సమీపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శుభ్రత చర్యలు చేపట్టకపోవడం పంచాయితీ అధికారుల నిర్లక్ష్యంగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. "ఎక్కడ చెత్త అక్కడే ఉండిడ దుర్వాసనతో బయటికి రావడం కూడా కష్టంగా మారింది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులను వివరణ కోరగా, త్వరలోనే పారిశుద్ధ్య పనులు చేపట్టి గ్రామాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. అయితే, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో కె. బొల్లవరం గ్రామంలో సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలు



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక మార్చి 28:

శ్రీరామనవమి పండుగ సందర్భంగా కె. బొల్లవరం గ్రామంలో బత్తుల స సుభద్రమ్మ ఆధ్వర్యంలో సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి. బోయిని సుబ్బారాయుడు ఎద్దుల జత రూ. 6000,రెండవ బహుమతి. ఓండుట్ల గ్రామానికి చెందిన కె. సుధాకర్ ఎద్దుల జత రూ. 5000,మూడవ బహుమతి ఓండుట్ల గ్రామం దోర్నాల. రంగస్వామి ఎద్దుల జత రూ. 4000,నాల్గవ బహుమతి కె. ఆంజనేయులు నాయక్ ఎద్దుల జత రూ. 3000,ఐదవ బహుమతి కె. నాగేశ్వర నాయక్ ఎద్దుల జత రూ. 1000...గెలుపొందిన ఎద్దుల యజమానులకు కె. బొల్లవరం గ్రామ టీడీపీ నాయకురాలు, మండల క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల సుభద్రమ్మ గారు, గుండ్ల సుధాకర్ గారు, టీడీపీ సీనియర్ నాయకులు తలారి బాలచంద్రుడు గారు, టీడీపీ నాయకులు కొండరాజు నాగరాజు, ఉవ్వల నాగేంద్ర బహుమతులు అందజేయటం జరిగింది.

## పెండింగ్ మ్యుటేషన్ల క్లియరెన్స్‌కు చర్యలు అవసరం

సేవలలో పారదర్శకతతో ప్రజల సంతృప్తి పెంపు.

భూసంబంధిత సమస్యల పరిష్కారంపై దృష్టి.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మార్చి 28:

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలను వేగవంతంగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో మండల తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎస్ ఎల్ ఏ గడువు దాటి పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లను ప్రాధాన్యంగా తీసుకుని వారం రోజుల్లోగా పూర్తిచేయాలని ఆర్డీవోలు మండల తాసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని బనగానపల్లె డివిజన్‌లో 66, డోన్‌లో 21, ఆత్మకూరు డివిజన్‌లో 172, నంద్యాల డివిజన్‌లో 227 మ్యుటేషన్లు ఎస్ ఎల్ ఏ గడువు దాటి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, వీటిని త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. టెక్నికల్ సమస్యలు ఉన్న మ్యుటేషన్లను కూడా పరిష్కార మార్గాలు కనుగొని పూర్తి చేయాలని, అభ్యంతరాలు ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి అవసరమైతే తిరస్కరించాలని తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రక్రియలో భాగంగా బనగానపల్లె డివిజన్‌లో 26 గ్రామాలు, డోన్‌లో 7, ఆత్మకూరులో 41, నంద్యాలలో 38 గ్రామాలు కలిపి మొత్తం 112 గ్రామాల్లో ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రీసర్వేకు సంబంధించిన పెండింగ్ అంశాలను కూడా వేగంగా పరిష్కరించి ప్రజల సంతృప్తి పెంచాలన్నారు. కొత్తబురుజు గ్రామంలో నెల వ్యవధిలో 74 పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయాలని సీఎం లక్ష్యాన్ని నిర్ధేశించినట్లు తెలిపారు. ఈ విషయంపై డోన్ తహసీల్దార్‌ను ప్రశ్నించగా, ప్రస్తుతం 27 సర్వీసింగ్ అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్ 9వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో కుల ధృవీకరణ పత్రాల కోసం మొత్తం 7,07,462 దరఖాస్తులు అందగా, 2,71,039 ఆమోదించబడ్డాయని, మిగిలిన 4,36,423 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో గణనీయమైన సంఖ్యలో కేసులు కేవలం పర్యవేక్షణ లోపం వల్ల నిలిచిపోయాయని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో మాత్రమే 15,500కు పైగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సుమారు 1,28,000 మంది వలస కార్మికులకు సంబంధించిన వివరాల సేకరణలో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి, దీనికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరస్కరించబడిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించి అర్హులకు న్యాయం చేయాలి. హౌస్‌హోల్డ్ మ్యాపింగ్, డేటా ఎంట్రీలో జరిగిన పొరపాట్లను వెంటనే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్కూళ్లు, కళాశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# వాయిదా పడ్డ రుద్రవరం పంచాయతీ మార్కెట్ వేలంపాటలు



**రుద్రవరం. పల్లె వెలుగు మార్చి 28:**

రుద్రవరం మేజర్ పంచాయతీ మార్కెట్ వేలంపాటలు వాయిదా వేసినట్లు డి ఎల్ పి ఓ రాంబాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయతీ మార్కెట్ వేలంపాటలకు సంబంధించి వేలంపాటలు సర్పంచ్ బైరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ వేలం పాటల్లో ప్రజాప్రతినిధి పాల్గొని దినసరి, సంత మార్కెట్ వేలంపాట దక్కించుకోగా ప్రజాప్రతినిధులు వేలంపాటలో పాల్గొనకూడదని నిబంధనలు ఉండడంతో వేలం పాటలను రద్దు చేశామన్నారు. ఈ వేలం పాటలను తిరిగి ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని ఆయన తెలిపారు. వేలం పాటల్లో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వడ్డే రామకృష్ణ, సునీల్ కుమార్ రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నోకియాలో భారీ ఉద్యోగాల కోత -భారత్‌లోనూ లేఆఫ్‌లు




**బిజినెస్ పల్లె వెలుగు మార్చి 28**

ఇటీవల అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు భారీ స్థాయిలో ఉద్యోగాలను కోత పెట్టిన సంగతి విదితమే. ఇప్పుడు టెలికాం రంగంలో కూడా ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి.. గత కొన్నేళ్లుగా క్రమక్రమంగా ఉద్యోగులను ఇంటిబాటపట్టిస్తున్న నోకియా ఇప్పుడు ఏకంగా 14 వేలమంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. వారిలో భారతీయులు కూడా ఉన్నారు. 20 శాతం కోత ప్రస్తుతం నోకియాలో ప్రపంచవ్యాప్తంగా సుమారు 74 వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తుండగా. అందులో దాదాపు 17 వేల మంది భారత్‌లో ఉన్నారు. మొత్తం వర్క్‌ఫోర్స్‌లో సుమారు 20 శాతం కోత విధించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా భారత్‌లో వ్యాపార ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. 2025 చివరి త్రైమాసికంలో కంపెనీ భారత విభాగంలో నికర అమ్మకాలు 15 శాతం పడిపోవడం గమనార్హం. అదనపు పదవులు తొలగింపు ఇక సంస్థలో నాయకత్వ మార్పులు కూడా చోటుచేసుకున్నాయి. ఏప్రిల్ 1, 2026 నుంచి సమర్ మిట్టల్‌ను ఇండియా కంట్రీ బిజినెస్ లీడర్‌గా, విభా మెహ్రాను కంట్రీ మేనేజర్‌గా నియమించారు. ఇంతకుముందు ఈ బాధ్యతలు నిర్వహించిన తరుణ్ ఛబ్రా పదవి నుంచి తప్పుకున్నారు. సంస్థలోని క్లౌడ్ అండ్ నెట్‌వర్క్ సర్వీసెస్, మొబైల్ నెట్‌వర్క్స్ విభాగాల విలీనం వల్ల ఏర్పడిన అదనపు పదవులను తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. క్రమంగా తగ్గుతున్న ఉద్యోగుల సంఖ్య ..! గత కొన్నేళ్లుగా నోకియాలో ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. 2018లో లక్షకు పైగా ఉన్న ఉద్యోగుల సంఖ్య ఇప్పుడు గణనీయంగా తగ్గిపోయింది. భారత్‌తో పాటు యూరప్‌లోని గ్రీస్, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్ దేశాల్లో కూడా సుమారు 1,400 మందిని తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది. టెలికాం రంగంలో కూడా ఉద్యోగాల కోత ఇటీవల అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు కూడా భారీ స్థాయిలో ఉద్యోగాలను కోత పెట్టిన నేపథ్యంలో ఁ నోకియా నిర్ణయం టెక్నాలజీ రంగంలో మారుతున్న పరిస్థితులను ప్రతిబింబిస్తోంది. నాయకత్వ మార్పులు కూడా చోటుచేసుకున్నాయి. సమర్ మిట్టల్‌ను ఇండియా కంట్రీ బిజినెస్ లీడర్‌గా, విభా మెహ్రాను కంట్రీ మేనేజర్‌గా నియమించారు. ఇంతకుముందు ఈ బాధ్యతలు నిర్వహించిన తరుణ్ ఛబ్రా పదవి నుంచి తప్పుకున్నారు. సంస్థలోని క్లౌడ్ అండ్ నెట్‌వర్క్ సర్వీసెస్, మొబైల్ నెట్‌వర్క్స్ విభాగాల విలీనం వల్ల ఏర్పడిన అదనపు పదవులను తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఇదే సమయంలో ప్రత్యర్థి కూడా ఉద్యోగుల తగ్గింపుల దిశగా అడుగులు వేస్తుండటం టెలికాం రంగంపై ఒత్తిడి పెరుగుతున్న సంకేతంగా భావిస్తున్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో" పోస్టర్లు ఆవిష్కరణ చేసిన ఈగల్ టీం ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్









**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ టీం ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్ పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు జి. పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ టీం ఐజి ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం లో విద్యార్థులకు అవగాహన చేశారు. ఈసందర్భంగా ఐజి ఆకే రవి కృష్ణ మీడియాతో మాట్లాడారు కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. 70 లక్షల మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం చేరువ అయ్యేలా సంకల్పంతో అవగాహన కల్పిస్తున్నామన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అని , దేశ భద్రత గురించి , దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి కూడా డ్రగ్స్ ముట్టుకోకూడదని అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు, ఈగల్ పోలీసులు కలిసి ఇంపాక్ట్ ఆపరేషన్ , ఆపరేషన్ చైతన్యం ద్వారా గంజాయి సాగు ను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ లో ... భాగంగా విద్యాసంస్థలు, పాఠశాలల పరిసర ప్రాంతాలలో పొగాకు రహిత ప్రాంతాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ఈగల్ సైన్స్ , ఆపరేషన్ గరుడలో భాగంగా ఒరిస్సా నుండి వచ్చే గంజాయి అక్రమ రవాణా ను పూర్తిగా అరికట్టేందుకు గట్టిగా కృషి చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా రాష్ట్రంలోని గత 12 సంవత్సరాల డేటా తో ప్రత్యేకంగా నార్కోటిక్ అఫెండర్స్ ట్రైనింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 849 హాట్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందన్నారు. డ్రోన్ సర్వేలేయన్స్ , విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు, కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు ఏర్పాటు చేశామన్నారు. చట్టం ద్వారా డ్రగ్స్ అక్రమ రవాణాలో పాల్గొనే బ్లేడ్ బ్యాచ్ నేరస్తులను ఒక సంవత్సరం పాటు జైలులో నిర్బంధించడానికి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయన్నారు. ఈ చట్టం క్రింద 101 మందిని జైల్లో పెట్టడం జరిగిందన్నారు. ఇంకా 200 మంది పై చర్యల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. అవి కూడా ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయన్నారు. ఈ డ్రగ్స్ పెడ్లర్స్ కు గట్టి హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. వీరి పై కూడా ాుు చట్టం ను ప్రయోగిస్తామన్నారు. డ్రగ్స్ పెడ్లర్స్ డ్రగ్స్ వ్యాపారాలకు ముగింపు పలకాలని, జన జీవన స్రవంతి లో ఉండాలని, ఎట్టి పరిస్థితులలో వాటి జోలికి వెళ్ళకూడదని, వారి ఆస్తులను జప్తు చేయడానికి చీణూూ ాుు విస్తృతంగా ఉపయోగిస్తామన్నారు. ఎక్కడైనా మీ ప్రాంతం , పాఠశాల, కళాశాల తదితర ప్రాంతాలలో గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, గురించి తెలిస్తే ఆ సమాచారంను ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు విద్యార్థులు అందించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కణలో "డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది", "బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు ", "డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్థులు " అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే డ్రగ్స్, గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు, డ్రగ్స్ ఎడి హరి హర తేజ, పుల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ వీర భద్ర రెడ్డి, కళాశాల హెచ్ ఓ డి డిన్ దేవకి , కర్నూలు తాలుకా సిఐ తేజమూర్తి, ఈగల్ టీం పోలీసు అధికారులు సిఐ ప్రసాద్, ఎస్సై సుజన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ 'ఉక్కు' పరిరక్షణకు 2న కార్మిక, ప్రజా ప్రదర్శన

**-అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఏసి రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం**



**కలెక్టరేట్ (విశాఖపట్నం) : పల్లె వెలుగు మార్చి 28**

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల శిబిరానికి ఏప్రిల్ రెండు నాటికి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజున దొండపర్తి డిఆర్ఎం కార్యాలయం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వద్దగల దీక్షా శిబిరం వరకూ కార్మిక, ప్రజా ప్రదర్శన నిర్వహించనున్నారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మథరావు అధ్యక్షత వహించారు. జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ భోగవిల్లి నాగభూషణం మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను స్ట్రేటజిక్ సేల్ పేరుతో వంద శాతం ప్రైవేటుపరం చేస్తామని మోడీ ప్రభుత్వం 2021 జనవరి 21న ప్రకటించిందని, దీనిని వ్యతిరేకిస్తూ అనేక రూపాల్లో జెఎసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించామన్నారు.

# 'పాత పద్ధతిలో మెడికల్ బోర్డు నిర్వహించాలి'



**రుద్రంపూర్, మార్చి 28 పల్లె వెలుగు :**

సింగరేణి కార్మికుల కుటుంబాల జీవన సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి కొండ మల్లికార్జున రావు అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి కార్మికుల మెడికల్ అన్‌ఫిట్ కారణంగా సంస్థపై ఆర్థిక భారం పడుతోందని చేసిన వ్యాఖ్యలు కార్మిక వ్యతిరేకమని ఆయన అన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి కొండ మల్లికార్జున రావు పివికే-5 గనిలో కార్మికుల వినూత్న నిరసన సింగరేణి కార్మికుల కుటుంబాల జీవన సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి కొండ మల్లికార్జున రావు అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి కార్మికుల మెడికల్ అన్‌ఫిట్ కారణంగా సంస్థపై ఆర్థిక భారం పడుతోందని చేసిన వ్యాఖ్యలు కార్మిక వ్యతిరేకమని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ శనివారం కొత్తగూడెం ఏరియాలోని పివికే-5 గని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఆధ్వర్యంలో కార్మికులు శనివారం వినూత్నంగా నిరసన తెలిపారు. కార్మికులు మొఖాలకు నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్లకార్డులతో ఆందోళన చేపట్టి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆ వ్యాఖ్యలను కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ నాయకులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట దొంగ నిరసన దీక్షలు చేపట్టడం ఆశ్చర్యకరమని విమర్శించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డును నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అండర్‌గ్రౌండ్‌లో విధులు నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ కన్వర్షన్ చేసి, ఏరియాలో ఖాళీల భర్తీలో వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బేరర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరరావు, పివికే-5 పిట్ కార్యదర్శి భుక్య రమేష్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, అసిస్టెంట్ ఫిట్ సందీప్, సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్, మహేశ్, సుమన్, కుమార్ రావు, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జ్ సంజీవ్, సుభాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ దేవ్ సింగ్, గణేశ్, నరేశ్, ఫక్రుద్దీన్, శివ, వినోద్, సురేశ్, సంతానం, దాసరి శీను, నాగార్జున పాల్గొన్నారు.

# హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల కటాక్షం





**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి: మార్చి 28**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం రాత్రి 7 గంటల నుండి హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులను కటాక్షించారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు అమానుషం



**నిందితులపై చర్యలు తప్పవు ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం.**




**ఆదోని (పల్లె వెలుగు):**

దళితులపై జరుగుతున్న దాడులు అత్యంత హేయమైన, అమానుషమైన చర్యలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ఘటనలను ప్రభుత్వం అసలు ఉపేక్షించదని, నిందితులపై చట్టపరమైన చర్యలతో పాటు శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శనివారం కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆదోని పట్టణంలోని స్థానిక అతిథి గృహానికి విచ్చేసిన మేకల బిక్షం గారు, అక్కడ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. దళితుల సమస్యలు, భూమి వివాదాలు, సామాజిక వివక్ష, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై బాధితులు తమ ఫిర్యాదులను కమిషన్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం మాట్లాడుతూ... దళితుల హక్కులను రక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వేగవంతమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి వినతిని సానుకూలంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అధికార యంత్రాంగం దళితుల సమస్యలపై సున్నితంగా స్పందించి, వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జేమ్స్, సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, డీఎస్పీ భార్గవి, తహశీల్దార్ శేష ఫణి, రజనీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఇంచార్జి) వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా కోసం ఏప్రిల్ లో భారీ బహిరంగ సభ

**పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను ఆహ్వానించిన ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు.**

**ఆదోని (పల్లె వెలుగు) మార్చి 28**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కల్పిస్తానని హామీ ఇచ్చిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోనే అత్యల్ప అక్షరాస్యత కలిగినటువంటి ప్రాంతంగా గణాంకాల సర్వేలో కర్నూలు పశ్చిమ ప్రాంతం చిట్టచివర లో ఉన్నందువల్ల ఆదోనినీ జిల్లా గా ప్రకటించాలనీ133వ రోజు రిలే నిరాహార దీక్ష విజయవంతంగా కొనసాగినది. అనతి కాలం నుండి ఆంధ్రప్రదేశ్ లో కర్ణాటక బార్డర్ లో ఉన్నటువంటి బళ్లారి జిల్లాకి 56 కిలోమీటర్లు దూరంలో ఉన్నప్పటికీ కర్నూల్ లో మమ్మల్ని భాగస్వామ్యం చేసుకొని నిలువను దోపిడీ చేస్తున్న కర్నూలు ప్రాంత నాయకులు. నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అలసత్వం, ప్రభుత్వ వైద్యం కల్పించడంలో, ఉన్నత విద్యాలయాల నిర్మాణలో, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో, పరిశ్రమల నిర్మాణంలో, వలసల నివారణ చర్యలలో, రోడ్ రవాణా సమస్యల నివారణ చర్యల నిర్లక్ష్యంలో వహిస్తూ కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధి వెనుకబాటు తనానికి కారకులయ్యారు. అందుకే ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఐదు నియోజకవర్గాల కేంద్రమైనటువంటి ఆధోనిని జిల్లా చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం. ఆదోని జిల్లా ప్రజల సహనాన్ని ప్రశ్నించవద్దు ప్రజా సంఘాలతో కూడిన ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి భారీ ప్రణాళికలతో మునుముందు కూటమి ప్రభుత్వానికి పట్టపగలే చుక్కలు చూపించే విధంగా ఉద్యమాన్ని నడిపిస్తాం. రాబోయే ఆదోని జిల్లా ఉద్యమంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి ఆదోని జిల్లా సాధించుకుంటామని జేఏసీ నాయకులు తెలియజేశారు. ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి రిలే నిరాహార దీక్ష 150వ రోజు చేరుకోవడం సందర్భంగా బహిరంగ సభకు అఖిలపక్ష పార్టీల పెద్దలను ప్రజాసంఘాల పెద్దలను ఆహ్వానించి కూటమి ప్రభుత్వాల గద్దె దించడానికి మేము వినకాడబోమని తెలియజేశారు. అందుకే శనివారం మందకృష్ణ మాదిగ భారీ బహిరంగ సభకు ఆహ్వానించడం జరిగినది. 133వ రోజు రిలే నిరాహార దీక్షలో సుభాష్ చంద్రబోస్,



కుమార్, రామకృష్ణ, రామాంజనేయులు, కిరణ్ కుమార్ లు కూర్చొని జిల్లా ఉద్యమానికి మద్దతు తెలిపారు. రిలే నిరాహార దీక్షలో కూర్చున్నటువంటి ఆదోని జిల్లా ఉద్యమ నాయకులకి సంఘీభావం తెలపడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ ఆదోని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, జేఏసీ నాయకులు, పగడాల కోదండ, వైపి నాగరాజు, బండారి హనుమంతు,గుమ్మల బాలస్వామి, గోవిందు, సుజ్ఞానమ్మ, పిఎస్ వీరేష్, బండారి గిడ్డయ్య, దత్తు తదితరులు కలిసి భారీ బహిరంగ సభకు ఆహ్వానించడం జరిగినది.

# యువత ఉపాధికి ప్రత్యేక చొరవ

**కొమరాడ (పల్లె వెలుగు) మార్చి 28:**



మండలంలోని గుమ్మడివలస పంచాయతీ మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఐకమత్యంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్న బిన్నిడి గ్రామస్తుల కృషి మరెన్నో గ్రామాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి కొనియాడారు. గ్రామంలో వినూత్నంగా నిర్వహించిన 'గ్రామ ముస్తాబు' ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. రెండు నెలలుగా గ్రామస్తులంతా శ్రమించి, వీధులన్నీ శుభ్రం చేసుకుని, చెక్-లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పూర్తి చేయడం వల్ల బిన్నిడి నేడు సుందరంగా తీర్చిదిద్దబడిందన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియా రహిత గ్రామంగా బిన్నిడి అవతరించడం గర్వకారణమన్నారు. రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలు, భవిష్యత్తు ఆదాయం కోసం కొబ్బరి చెట్లు నాటడం గ్రామస్తుల దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. వెదురుతో కాంపౌండ్ వాల్స్ నిర్మించి గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారని, యువత భవిష్యత్తు కోసం పోటీ పరీక్షల పుస్తకాలతో కూడిన లైబ్రరీని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. గ్రామ యువత ఉపాధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రధాన పంటైన జీడి మామిడి కాలక్రమేణా దిగుబడి తగ్గిపోతున్నాయని, రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో 'కటింగ్' 'రీజువనేషన్' (పునరుజ్జీవనం) చేయడం ద్వారా తిరిగి అధిక ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో రైతులకు సలహాలిచ్చేందుకు ప్రత్యేకంగా అగ్రికల్చర్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. తొలుత గ్రామస్తులు సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, వాయిద్యాలను స్వయంగా వాయించారు.

# విజేతగా పెద్ద కొట్టాల వృషబాలు



**పల్లె వెలుగు దినపత్రిక పాణ్యం నియోజకవర్గం గడివేముల**

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని నెరవాడ గ్రామంలో శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ సైజు వృషబాల బల ప్రదర్శన పోటీలలో పెద్దకోటల వృషబాలు విజేతగా నిలిచాయి. వృషబాల బలప్రదర్శన పోటీలను పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆరు జతల వృషబాలు పాల్గొనగా నంద్యాల జిల్లా, పెద్ద కొట్టాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి వృషబాలు మొదటి స్థానంలో నిలిచి లక్ష రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. ప్రొద్దుటూరు కల్లూరు కు చెందిన శివ కృష్ణ యాదవ్ వృషబాలు రెండో స్థానంలో నిలిచి 80 వేల రూపాయలు, కమలాపురం అచ్చంపేటకు చెందిన గుత్తి ఆదిల్ వృషబాలు మూడవ స్థానంలో నిలిచి 60 వేల రూపాయలు, బేతంచెర్ల హుసేనాపురం కు చెందిన రామ సుబ్బారెడ్డి వృషబాలు నాలుగవ స్థానంలో నిలిచి 40 వేల రూపాయలు, గోర్లగుట్టకు చెందిన ఇంద్రసేనారెడ్డి వృషబాలు ఐదు స్థానంలో నిలిచి 20వేల రూపాయలు, ఏ. కోడూరుకు చెందిన నాగేశ్వరరెడ్డి, రంగాపురం కు చెందిన రాజు వృషభాలు సంయుక్తంగా ఆరో స్థానంలో నిలిచి పదివేల రూపాయలు నగదు బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అమరసింహారెడ్డి, శేశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కే సింగవరంలో పట్టపగలు దారుణ హత్య




**సి.బెళగల్ పల్లెవెలుగు మార్చి 28**

సి. బెలగల్ మండలంలోని కె.సింగవరం గ్రామంలో శనివారం ఒక వ్యక్తిని దారుణంగా నరికి చంపిన ఘటన వెలుగు చూసింది,సమాచారం అందుకున్న సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు,తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు.ఎస్ ఐ వేణు గోపాల్ రాజు తెలిపిన వివరాల మేరకు కె.సింగవరం గ్రామానికి చెందిన,బోయ వెంకట రాముడు కుమారుడు బోయ మల్లికార్జునను (27)అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పథకం ప్రకారం అపహరించి హత్య చేశారని,ఈ హత్య కేసులో నిందితులు:సొట్ట నాగన్న ,బోయ పెద్ద సుంకన్న(2),బోయ సుధాకర్ ,చిన్న సుంకన్న ,మరియు మరో ఇద్దరు వ్యక్తులు 28.03.2026 తేదీన నిందితులు 2 మరియు ూ4,మల్లికార్జునను మోటార్ సైకిళ్లపై అపహరించి తమ పొలానికి తీసుకెళ్లారు.అక్కడ నిందితులు కలిసి అతన్ని నేలపై పడేసి చేతులు, కాళ్లతో తీవ్రంగా కొట్టారు.ఈ క్రమంలో 1 వేట కొడవలితో మల్లికార్జున కుడి కాలును నరికి తీవ్ర గాయపరిచాడని,మిగిలిన నిందితులు (2నుండి 6వరకు) బాధితుడిని పట్టుకుని ఉండగా,అతను అధిక రక్తస్రావం కారణంగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు, ఈ ఘటనకు కారణం గతంలో మృతుడి కుటుంబ సభ్యులకు మరియు ఏ వన్ మధ్య జరిగిన వివాదం ముఖ్యంగా ఫిర్యాదుదారుడు భార్యతో ఉచితంగా ప్రవర్తించిన విషయంపై కలిగిన విభేదాలే ఈ హత్యకి దారి తీసినట్లు తెలుస్తుందన్నారు మృతుడి తండ్రి వెంకట్ రాముడు ఫిర్యాదు మేరకు .ఈ సంఘటనపై శనివారం 28.03.2026 తేదీ మధ్యాహ్నం 03.00 గంటలకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,దర్యాప్తు కొనసాగుతోందని,ప్రజలు శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు సహకరించవలసిందిగా ఎస్సై వేణుగోపాలరాజు తెలిపారు. ఘటన స్థలాన్ని కర్నూల్ ఇంచార్జి డిఎస్పి ఉపేంద్ర బాబు కోడుమూరు సీఐ తబ్రేజ్ పరిశీలించారు.

# వేణు గానాలంకారంలో కోదండ రాముడు

**ఒంటిమిట్ట కడప జిల్లా (పల్లె వెలుగు):**



కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారిని వేణుగాన అలంకారంలో అలంకరించారు. ఉదయం 7.30 గంటల నుండి ఊరేగింపు జరిగింది. ఉదయం 11 గంటలకు ఆలయంలో స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. రాత్రి ఏడు గంటల నుండి భజన బృందాల కోలాటాల నడుమ పురవీధుల్లో హంస వాహనసేవ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ ప్రశాంతి, ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

# ఆదోని డివిజన్ ప్రాంత వృద్ధులకు సువర్ణ అవకాశం





వారాహి వృద్ధుల ఆశ్రమాన్ని ప్రారంభించిన కె.యన్.ఆర్ నటరాజ్ స్వామి.

**ఆదోని (పల్లె వెలుగు) మార్చి 28:**

కర్నూల్ జిల్లా ఆదోని డివిజన్ ప్రాంత వృద్ధులకు సువర్ణ అవకాశం, ఆదోని ప్రాంతానికి చెందిన సామజిక సేవ యువకులు వారాహి వృద్ధుల ఆశ్రమాన్ని యస్.కె.డి కాలనీ రెండవ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది, వారాహి వృద్ధుల ఆశ్రమాన్ని శనివారం కె.యన్.ఆర్ నటరాజ్ స్వామి చేతుల మీదుగా ఆ యువకులు ప్రారంభించడం జరిగింది, మానవసేవే మాధవ సేవగా భావించిన ఆ బృందం సభ్యులు ఎవ్వరు లేని వృద్ధులను ఆదరించాలనే గొప్ప మనసుతో సేవ చేయాలనే ఉత్సహంతో రాజా భవనమైన, పూరి గుడిసె అయిన, మనసు బాగుంటేనే జీవితం బాగుంటుందనే, నమ్మకంతో వారాహి వృద్ధుల ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు ఉచిత వసతిని కల్పించి, నాణ్యమైన ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసి వారికి అవసరమైన వైద్య సదుపాయాలను అందించాలని సదుద్దేశంతో యస్.కె.డి కాలనీ రెండవ రోడ్డు ఆదోని నందు వారాహి వృద్ధుల ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మీకు తెలిసిన మగ లేదా అడ వృద్ధులు ఉంటే మాకు సమాచారాన్ని అందించి మానవత దృక్పథంతో



వృద్ధులను మా ఆశ్రమం నందు చేర్పించాలని వారు ప్రతి ఒక్కరికి తెలపాలని కోరారు, మరిన్ని వివరాలకు వారాహి వృద్ధుల ఆశ్రమ నిర్వాహకుల బృందం సభ్యులు, యస్.కె.డి కాలనీ రెండవ రోడ్ ఆదోని, కర్నూలు జిల్లా.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఆదోని టిడిపి ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు పిలుపు

**ఆదోని (పల్లె వెలుగు) మార్చి 28**



మార్చి 29న జరిగే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గంలోని ప్రతి వార్డు లో, గ్రామంలో ఘనంగా నిర్వహించాలని ఆదోని టిడిపి ఇన్చార్జ్, మీనాక్షి నాయుడు అన్నగారు, మరియు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతి వార్డులో, గ్రామంలో పార్టీ జెండా దిమ్మెలు ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసిన తర్వాత తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అందరూ రేపు ఉదయం 9:30 గంటలకు నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గరకు రావాలని సూచించారు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పులహారం వేసి అక్కడ నుండి ఆదోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీనాక్షి నాయుడు చేతుల మీదుగా పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుంది. మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కొంతమంది పేర్లు పంపించడం జరిగింది వారికి పెద్దాయన నాయుడు చేతుల మీదగా సన్మానించడం జరుగుతుంది, అయిన తర్వాత విజయవాడ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు జూమ్ మీటింగ్ ద్వారా నాయకులు కార్యకర్తలతో మాట్లాడడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు, నందమూరి అభిమానులు, వార్డు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లు, యూనిట్ సబ్బులు, బూత్ కన్వీనర్లు, పార్లమెంట్ కమిటీ నాయకులు, నియోజవర్గ కమిటీ నాయకులు, రావలసిందిగా తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రావలసిన వేదిక తేదీ న 29/03/2026 ఉదయం 9:30 గంటలకు స్థలం నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రావలసిందిగా కోరడమైనది.

# కర్నూలులో ఈగల్ టీం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలి...ఈగల్ చీఫ్ ఐజీ ఆకే రవికృష్ణ ఐపీఎస్

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు కలెక్టరేట్ దగ్గర ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు బ్లడ్ బ్యాంక్ లో శనివారం ఈగల్ టీం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈగల్ చీఫ్ ఐజీ ఆకే రవికృష్ణ ఐపీఎస్ ప్రారంభించారు.ఈ



సందర్భంగా కెవి సుబ్బారెడ్డి కళాశాల కు చెందిన 28 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అలాగే తలసేమియా రక్త మార్పిడి కేంద్రాన్ని ఐజీ పరిశీలించారు.ఈ సందర్భంగా 6 మంది తలసేమియా బాధితులైన పిల్లలకు రక్త మార్పిడి నిర్వహించారు.వేసవికాలంలో రక్తం కొరత ఉంటుందని, యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఈగల్ ఐజి పిలుపునిచ్చారు.సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో



అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ కర్నూలు డిస్టిక్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ కేజీ.గోవింద రెడ్డి, వైస్ చైర్మన్ .కె.అరుణ,ట్రెజరర్ ఐ.నరసింహ, కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు, కమిటీ మెంబర్లు జి.శ్రీనివాస్ యాదవ్,ఎం జె బాబు రాజు,కెవి.సుబ్బారెడ్డి, మెడికల్ ఆఫీసర్లు బి.కుమారస్వామి రెడ్డి జి.రామచంద్ర రావు, కె.వి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో 2 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు

నలుగురు నిందితుల అరెస్టు.


కేసముద్రం పోలీసులను అభినందించిన ఎస్పీ, డీఎస్పీ.

**కేసముద్రం, మార్చి 28 పల్లె వెలుగు**



కేసముద్రంలో గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను శనివారం కేసముద్రం పోలీసులు అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. కేసముద్రం సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం ముత్యాలమ్మ గూడెంకు చెందిన ఎస్కే రఫీ(21), జుజ్జూరు రఘు(21), జమాండ్లపల్లికి చెందిన సముద్రాల శ్రీనాథ్(20), బెస్తవాడకు చెందిన పిట్టల సాయికుమార్(21) అను నలుగురు వ్యక్తులు శనివారం ఉదయం కేసముద్రం బైపాస్ వద్ద గంజాయి తరలిస్తుండగా పట్టుకోని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నలుగురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి గత కొన్ని నెలలుగా ఒరిస్సా నుండి గంజాయి తీసుకోని వచ్చి చిన్న చిన్న పాకెట్స్ లో ప్యాక్ చేసి కేసముద్రం, మహబూబాబాద్ మున్సిపాలిటీ చుట్టుప్రక్కల గల యువతకు అమ్మి వారిని గంజాయికి బానిసలను చేసి డబ్బులు సంపాదిస్తున్నారు. వీరిపై గత నెల రోజులుగా నిఘా ఉంచి పక్కా సమాచారంతో శనివారం అదుపులోకి తీసుకోని వారి నుండి ఒక లక్ష రూపాయల విలువైన 2 కేజీల గంజాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి జైలుకు పంపించి వారి నుండి మహబూబాబాద్ జిల్లాకు సంబంధించిన గంజాయి త్రాగే వారి వివరాలు సేకరించామని తెలిపారు. ఎస్పీ ఉతర్వుల మేరకు త్వరలోనే వారిని పట్టుకొని రీ-హ్యాబిటేషన్ సెంటర్ కు పంపించి వారిని గంజాయి మానిపించడం జరుగుతుందని సిఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న నిందితులను పట్టుకున్న కేసముద్రం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, పోలీస్ సిబ్బందిని మహబూబాబాద్ ఎస్పీ డా.పి.శబరీష్ ఐపిఎస్, డీఎస్పీ తిరుపతి రావులు అభినందించారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం





కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్.

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు.వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు శనివారం చీఎ-44 పై కర్నూలు సంతోష్‌నగర్ నుండి గుత్తి పెట్రోల్ బంక్ వరకు వాహనాల తనిఖీలు చేపట్టారు.అధిక వేగంతో వెళ్తున్న వాహనదారులను నిలిపి, ట్రాఫిక్



నిబంధనలు పాటించాలని నిదానంగా వెళ్ళాలని , అధిక వేగం ప్రమాదాలకు కారణమవుతుందని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ చైర్మన్

**కేసముద్రం, మార్చి 28 పల్లె వెలుగు**



మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ ఐఏఎస్ ను కలెక్టర్ కార్యాలయంలో శనివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ చైర్మన్ తో పాటు మహబూబాబాద్ జిల్లా రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ లు తదితరులు ఉన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com